


ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక
email : lakshyam2013@gmail.com
ఎడిటర్ ఇన్ చీఫ్ - మధుసూదనరావు చల్లా
R.N.I. No. APTEL/2013/48712




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి : 12 సంచిక : 167 శుక్రవారం 25-07-2025 పేజీలు : 8 వెల :3/-

**LEGAL AFFAIRS**
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# రాష్ట్రంలో రహదారులకు మహర్దశ

- రూ.1,000 కోట్లతో 2,000 కి.మీ. కొత్త రోడ్ల నిర్మాణం
- మరో రూ. 500 కోట్లతో రహదారులకు మరమ్మత్తులు
- రోడ్ల స్థితిగతులు- తీసుకోవాల్సిన చర్యలపై 15 రోజుల్లో సమగ్ర నివేదిక
- వాహనాల రద్దీ తెలిసేలా ప్రతీ 50 కి.మీ.కు సీసీ కెమేరా ఏర్పాటు
- రహదారులు భవనాల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి, జూలై 24 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** రాష్ట్రంలోని 2,000 కిలోమీటర్ల మేర రాష్ట్ర, జిల్లా రహదారులను రూ.1,000 కోట్లతో కొత్తగా నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి అంచనాలు, టెండర్ల ప్రక్రియను వెంటనే మొదలుపెట్టాలని సూచించారు. మరో రూ.500 కోట్లతో రాష్ట్రంలో దెబ్బతిన్న మిగిలిన రహదారుల మరమ్మతులు వర్షాకాలంలోనూ కొనసాగించాలని... వీలున్నంత త్వరగా వీటిని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... రాష్ట్రంలోని రహదారుల పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు రహదారుల నిర్మాణం, మరమ్మతులపై తీవ్ర నిర్లక్ష్యం చూపడంతో అధ్వాన్నంగా తయారయ్యాయని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో ఇంకా ఎన్ని రోడ్లు మరమ్మతులు చేయాలి.. ఏవి కొత్తగా నిర్మించాలి.. నిర్వహణకు ఏ రహదారులు ఇవ్వాలి... అనేదానిపై 15 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. సంప్రదాయ విధానంలో రోడ్లు నిర్మించడం వల్ల ఆర్ధికంగా భారం కావడంతో పాటు, నాణ్యత విషయంలోనూ అనుకున్నంత స్థాయిలో లేవని... అందుకే, రహదారుల నిర్మాణంలో అత్యాధునిక విధానాలను అనుసరించాలని సూచించారు. మరోవైపు ఇప్పటికే రాష్ట్రంలో 20,000 కి.మీ. మేర రహదారులను గుంతలు లేకుండా మరమ్మతులు పూర్తి చేశామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.





**జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర రహదారులు**

'జాతీయ రహదారుల తరహాలో రాష్ట్ర రహదారులు ఉండాలి. ప్రతీ రహదారి నిర్దేశిత ప్రమాణాలతో నిర్మించాలి. వర్షాకాలం ముగిసిన వెంటనే నవంబర్ నుంచి కొత్త రహదారుల నిర్మాణం చేపట్టాలి. ఏ రోడ్డు ఏ కాంట్రాక్టర్ నిర్మించారు, ఎవరు మెయింటైన్ చేస్తున్నారు.. అనే వివరాలు ఆన్‌లైన్‌లో ఉంచాలి. ప్రతీ 50 కి.మీ. చొప్పున అన్ని రహదారులపై సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోని అన్ని రహదారుల్లో మరమ్మత్తుల నిర్వహణను కాంట్రాక్టర్లకు అప్పగించి.. వర్షాకాలంలో రోడ్లు పాడవ్వకుండా కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలి.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**పీపీపీ విధానంలో రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు**

12,653 కి.మీ పొడవున రాష్ట్ర హైవేలు ఉండగా... ఇందులో 20 కి.మీ. కన్నా పొడవైన రోడ్లను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడానికి ఆస్కారం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. 20 కి.మీ. కన్నా పొడవైన రాష్ట్ర హైవేలు మొత్తం 260 వరకు ఉన్నాయి. అంటే 10,200 కి.మీ పొడవైన రాష్ట్ర హైవేలను

మిగితా 2లో



# 26న సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన

- పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ప్రముఖ సంస్థల ప్రతినిధులతో భేటీలు
- బ్రాండ్ ఎపి ప్రమోషన్‌తో పరిశ్రమలు తెచ్చేందుకు 6 రోజుల పర్యటన

**అమరావతి,జూలై 24 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ లో పర్యటించనున్నారు. ఈ నెల 26 నుంచి 31 తేదీ వరకు 6 రోజుల పాటు ఆయన ఆ దేశంలో పర్యటించి దిగ్గజ సంస్థల ప్రతినిధులు, యాజమాన్యాలు, ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్నారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దావోస్ పర్యటనకు వెళ్లిన సిఎం...రెండో విదేశీ పర్యటనగా సింగపూర్ కు వెళుతున్నారు. బ్రాండ్ ఎపి ప్రమోషన్‌తో రాష్ట్రానికి పెట్టుబడులను సాధించేందుకు ఈ పర్యటనను వేదిక చేసుకోనున్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన పారిశ్రామిక పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజెనెస్ విధానాలను వివరించి పెట్టుబడుదారులను ఆహ్వానించనున్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, హార్బర్లు, భూముల లభ్యత, కనెక్టివిటీ, 1053 కి.మీ తీర ప్రాంతం, నిపుణులైన మానవ వనరులు గురించి వివరించనున్నారు. అలాగే పారిశ్రామిక వేత్తలను పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరనున్నారు. 6 రోజుల పర్యటనలో సీఈఓలు, కంపెనీల ప్రతినిధులతో భేటీ కానున్నారు. మొదటి రోజు సింగపూర్ సహా సమీప దేశాల్లో నివసిస్తున్న ప్రవాసాంధ్రుల సంఘం నిర్వహించే

మిగితా 2లో



# రూ. 80 వేల కోట్ల పెట్టుబడులకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం

- భారీ పెట్టుబడులతో 1.50లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి
- మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడిందించిన మంత్రి కొలుసు పార్ధసారధి

**అమరావతి, జూలై 24 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన 27వ ఇ-క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ప్రధానంగా రూ. 80 వేల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆహ్వానిస్తూ.. 1.50లక్షల నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. కాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్ధసారధి మీడియాకు వివరించారు. కూటమి ప్రభుత్వం లక్ష్యాలను ప్రతిభింబిచే విధంగా గురువారం నాటి క్యాబినెట్ సమావేశం జరిగింది. సంక్షేమం, అభివృద్ధి అనేవి రెండు కళ్లుగా ఈ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని, అదే ఈ సమావేశంలో ప్రస్ఫుటమైంది. నిర్ధిష్టమైన ఆలోచన,

మిగితా 2లో

# అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటులో క్యూపిఐఏఐ భాగస్వామ్యం

**సీఎంతో సంస్థ వ్యవస్థాపకులు నాగేంద్ర నాగరాజన్ భేటీ**



**అమరావతి, జూలై 24 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమరావతి క్వాంటం వాలీ లో క్యూపిఐఏఐ భాగస్వామ్యం కానుంది. నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటం వ్యాలీలో క్యూపిఐఏఐ కూడా భాగస్వామ్యం వహించనుంది. దీనిలో అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపిఐఏఐ సంస్థ ముందుకు వచ్చింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సంస్థ వ్యవస్థాపకులు నాగేంద్ర నాగరాజన్‌తో చర్చించారు. ప్రజల ప్రయోజనాల కోసం ఉపకరించే ఆవిష్కరణలు, అలాగే, విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిఎం అన్నారు. దీనితో పాటు అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి క్యూపిఐఏఐను కోరారు. తద్వారా విద్యార్థులు, పరిశోధకులు,

మిగితా 2లో

# సీఎం చంద్రబాబుకు బుద్ధప్రసాద్ ఆహ్వానం



**అమరావతి, జులై 24 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి):** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ గురువారం కలిశారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో సీఎం ఛాంబరులో చంద్రబాబును కలిసి తన తండ్రి, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవాలు ఆగస్ట్ 4నుంచి ఏడాది పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజయవాడలో జరిగే శత జయంతి సభకు హాజరవుతానని ముఖ్యమంత్రి చంద్రబాబు బుద్ధప్రసాదుకు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆర్.అండ్.బీ రహదారుల పరిస్థితిని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సీఎం చంద్రబాబుకు వివరించి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.



## ఆత్మీయ పలకరింపు

గురువారం ఏపీ సెక్రటేరియట్‌లో జరిగిన మంత్రివర్గ సమావేశానికి హాజరైన మంత్రులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ ఆత్మీయంగా పలకరించారు.

- లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి, అమరావతి.

## స్వర్ణ ఆంధ్రా అమలులో ముందుండాలి

- కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్

2





# సైబర్ నేరాలు అరికట్టడంతో ఏపీటీఎస్ నూతన సాంకేతికత

- సైబర్ మోసాలపై రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన సదస్సులు
- సైబర్ సెక్యూరిటీ లో శిక్షణ పూర్తి చేస్తే ఐటీ రంగంలో అనేక అవకాశాలు
- రాష్ట్రంలో టెక్నాలజీ సర్వీసులను ప్రజలకు మరింత చేరువ చేస్తాం
- ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ

**విజయవాడ, జులై 24 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలను రక్షించేందుకు ఏపీటీఎస్ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ తెలిపారు. విజయవాడ ఆర్ అండ్ బీ బిల్డింగ్ లోని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చైర్మన్ మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో 24 గంటలూ ఐటీ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ను పర్యవేక్షిస్తూ ముందస్తు హెచ్చరికలు అందిస్తూ ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీఎస్) కీలక భూమి పోషిస్తుందన్నారు. సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్రవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు.

దీనివల్ల సైబర్ నేరాలకు నేరగాళ్లు ఏ విధంగా నేరాలకు పాల్పడుతున్నారు అనే విషయాలతో పాటు మోసపోయిన అనంతరం ఎలా ఫిర్యాదు చేయాలి అనే విషయాలపై అవగాహన సదస్సుల్లో తెలియజేస్తామన్నారు. ఇటీవల కాలంలో ప్రపంచ వ్యాప్తంగా సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోయాయని సాంకేతికత ద్వారా వీటిని అరికట్ట వలసిన అవసరం ఉందన్నారు. సైబర్ సెక్యూరిటీ రంగంపై ఆసక్తి ఉన్న గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన విద్యార్థులు మరియు ఐటీ నిపుణులకు శిక్షణ కోసం రాష్ట్రస్థాయి సైబర్ సెక్యూరిటీ హ్యాకథాన్ (HACKATHON 2025) ను నిర్వహించడం జరిగిందని,

మిగితా 2లో

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
శుక్రవారం 25 జూలై 2025

## స్వచ్ఛ సర్వేక్షణ్ మంగళగిరికి 11వ ర్యాంకు




మంగళగిరి జూలై 24(లక్ష్యం న్యూస్)స్వచ్ఛ భారత్ అమలులో భాగంగా స్వచ్ఛ సర్వేక్షణ్(2024-25)కు మంగళగిరి తాడే పల్లి నగరపాలక సంస్థ.. దేశంలో 386, రాష్ట్ర స్థాయిలో 11వ స్థానంలో నిలిచింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లు కమిషనర్ అలీంబాషా బుధవారం తెలిపారు. పారిశుద్ధ్య విభాగంలో సర్వే, టెస్ట్ ప్రాక్టీస్, సిటి జన్ ఫీడ్బ్యాక్ ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ర్యాంకులను ప్రకటించింది. స్వచ్ఛ భారత్ మిషన్ రూపొందించిన సర్వీసు లెవెల్ ప్రోగ్రస్, సర్టిఫికేషన్, సిటిజన్ వాయిసు సంబంధించి మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థ 7354 మార్కులు సాధించింది. విద్య, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ గారి సూచన మేరకు క్షేత్ర స్థాయిలో నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది సమన్వయంతో చేసిన కృషికి ఈ ర్యాంకు సాధించామని కమిషనర్ తెలిపారు. భవిష్య త్తులో మరింత మెరుగైన ర్యాంకు సాధించేందుకు ప్రజల సహకారం అవసరమన్నారు.తాడేపల్లికి 44వ స్థానం.. తాడేపల్లికి దేశంలో 634వర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 44వ ర్యాంకు లభించింది. తాడేపల్లికి 5389 మార్కులు లభించాయని కమిషనర్ అలీంబాషా తెలిపారు.

### అన్నపూర్ణ థియోటర్ లో ఘనంగా హరిహర వీరమల్లు రిలీజ్ వేడుకలు

**- కేకు కట్ చేసిన ఏపీ ఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు,**

**జనసేనపార్టీ నాయకులు గంజి చిరంజీవి, కంకణాల శంకర్**



మంగళగిరి జూలై 24(లక్ష్యం న్యూస్)మంగళగిరి:ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన భారీ బడ్జెట్ సినిమా హరిహర వీర మల్లు ప్రపంచ వ్యాప్తంగా గురువారం విడుదలైంది. అందులో భాగంగా మంగళగిరి నగరంలోని అన్నపూర్ణ ఏసీ థియేటర్ లో బుధవారం రాత్రి 9:30 లకు బెనిఫిట్ షో ప్రదర్శించారు. దాదాపు ఐదేళ్ల తరువాత పవన్ కళ్యాణ్ నటించిన చిత్రం విడుదల కావడంతో సినిమా చూసేందుకు అభిమానులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు వేలాది గా థియోటర్ వద్దకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో థియేటర్ వద్ద పవన్ కళ్యాణ్ అభిమానుల సంబరాలతో పండగ వాతావరణం నెలకొంది. ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, జనసేనపార్టీ నాయకులు గంజి చిరంజీవి, కంకణాల శంకర్, ఎంవీ. మారుతీరావు తదితరులు సందడి చేశారు. బాణా సంచా కాల్చి అనంతరం పది కేజీల కేకు కట్ చేసి ప్రేక్షకులకు పంచిపెట్టారు. సనాతనధర్మం కాపాడే ఇతివృత్తంతో చిత్రీకరించిన హరిహరవీరమల్లు చిత్రం పవన్ కళ్యాణ్ కెరీర్ లోనే అతిపెద్ద హిట్ గా నిలిచి పోవాలని వారు ఆకాంక్షించారు.

### పవన్ కళ్యాణ్ "హరహర వీరమల్లు" విడుదల:

### బాపట్ల శ్రీనివాస థియేటర్ వద్ద అభిమానుల కోలాహలం






బాపట్ల జూలై 24 ( లక్ష్యం న్యూస్)ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నటించిన ప్రతిష్టాత్మక చిత్రం "హరహర వీరమల్లు" నేడు విడుదల కావడంతో బాపట్లలోని శ్రీనివాస థియేటర్ వద్ద పండగ వాతావరణం నెలకొంది. సినిమా విడుదలను పురస్కరించుకుని అభిమానులు, జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున థియేటర్ వద్దకు చేరుకుని సందడి చేశారు.

బాపట్ల జనసేన పార్టీ నాయకుడు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో థియేటర్ పరిసరాలన్నీ పవన్ కళ్యాణ్ జెండాలతో రెపరెపలాడాయి. ఎటు చూసినా జనసేన పార్టీ జెండాలు, పవన్ కళ్యాణ్ కటౌట్లు, బ్యానర్లు దర్శనమిచ్చాయి. అభిమానులు పెద్ద సంఖ్యలో కేరింతలు కొడుతూ, డప్పు చప్పుళ్లతో థియేటర్ వద్ద సందడి వాతావరణాన్ని సృష్టించారు.ఈ సందర్భంగా విన్నకోట సురేష్ మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ పై ప్రజలకు, అభిమానులకు ఉన్న అపారమైన ప్రేమను చాటిచెప్పారు. కేవలం ఒక సినీ నటుడిగానే కాకుండా, ప్రజా నాయకుడిగా పవన్ కళ్యాణ్ కు ఉన్న ప్రజాదరణకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. "హరహర వీరమల్లు" చిత్రం ఘన విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు.సినిమా విడుదల నేపథ్యంలో జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్, బాపట్ల కూటమి ఎమ్మెల్యే వేగిసిన నరేంద్ర వర్మ, కలిసి సినిమాని తిలకించారు. కూటమి పార్టీ కార్యకర్తలకు అభిమానులకు, బాపట్లలో పవన్ కళ్యాణ్ అభిమానులకు, జనసేన పార్టీ అభిమానులకు, ఇది ఎంతో ఆనందాన్ని కలిగించింది.సినిమా విడుదల నేపథ్యంలో థియేటర్ వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అభిమానుల తాకిడిని నియంత్రించి, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. మొత్తంగా, "హరహర వీరమల్లు" సినిమా విడుదల బాపట్లలో అభిమానుల మధ్య ఉత్సాహాన్ని, పండగ వాతావరణాన్ని నింపింది.

# వేళాంగిణి రాజు మోసాలు ఎన్నెన్నో...!

**-క్యాటరింగ్ పేరుతో వివాహిత మహిళకు రూ.3లక్షల టోకరా**

**ఎయిమ్స్ ఆసుపత్రి ఉద్యోగాల పేరుతో మరో ఆరుగురి బాధితుల వద్ద నుంచి రూ. 7.56 లక్షల వసూళ్లు.**

**- మంగళగిరి పట్టణ పోలీసులకు ఫిర్యాదు**



మంగళగిరి జూలై 24(లక్ష్యం న్యూస్)మంగళగిరి:ఉద్యోగాల పేరుతో పలువురి నిరుద్యోగుల వద్ద నుంచి కోట్లాది రూపాయలు దండుకున్న అంబటి వేళాంగిణి రాజు మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి.ఉద్యోగావకాశాల పేరుతో గత కొన్నేళ్లుగా మోసాలకు పాల్పడుతున్న మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెంకు చెందినఅంబటి వేళాంగిణి రాజును ఇటీవల మంగళగిరి రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించిన విషయం విదితమే. తాజాగా వేళాంగిణి రాజు మోసాలపై మంగళగిరి పట్టణ పోలీసులకు ఫిర్యాదు అందింది. సేకరించిన వివరాల మేరకు... నగరంలోని ద్వారకానగర్ కు చెందిన కె. విజయలక్ష్మి , గోపి దంపతులు క్యాటరింగ్ వృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. పక్క ఇంట్లో ఉండే బి. సీతమ్మ అనే మహిళ మీకు పెద్ద క్యాటరింగ్ కావాలంటే యర్రబాలెం కు చెందిన అంబటి వేళాంగిణి రాజు ను సంప్రదించాలని, అతను తనకు కూడా తెలుసునని చెప్పింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జనవరి ఐదవ తేదీన వేళాంగిణి రాజు నగరంలోని ద్వారకానగర్ లోని సీతమ్మ ఇంటి వద్దకు రాగా విజయలక్ష్మి కి పరిచయం చేసింది. పెద్ద క్యాటరింగ్ కావాలంటే తనకు రూ.3 లక్షలు ఇవ్వాలని వేళాంగిణి రాజు నమ్మబలకడంతో అదే రోజు విజయలక్ష్మి రూ.3లక్షల నగదును ఇచ్చింది. పది రోజుల తర్వాత వేళాంగిణి రాజు విజయలక్ష్మి కి ఫోన్ చేసి మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రిలో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పగా తన తమ్ముడు సతీష్ కుమార్ ఉద్యోగం లేక ఖాళీగా ఉన్నాడని తెలిపింది. దీంతో వేళాంగిణి రాజు ఎయిమ్స్ ఆసుపత్రిలో మరో ఆరు ఉద్యోగాలు కూడా ఉన్నాయని నమ్మబలికాడు. నిజమేనని నమ్మిన సతీష్ కుమార్ తన ఉద్యోగం కోసం రూ.95వేలను వేళాంగిణిరాజుకు ఫోన్ పే చేశారు. మరలా వారం రోజుల తర్వాత మరో రూ.2 లక్షల నగదును చెల్లించాడు. అదే ప్రాంతానికి చెందిన హేమ అనే మహిళ రూ. 1.10లక్షలు, అనురాధ అనే మహిళ రూ.1.01లక్ష, సావిత్రి అనే మహిళ రూ.85వేలు, వెంకటరమణ రూ.65వేలు, పద్మ అనే మహిళ రూ. లక్ష చొప్పున వేళాంగిణిరాజుకు ఫోన్ పే, నగదు రూపంలో చెల్లించారు. నెలలు గడిచినా ఉద్యోగాలు ఇప్పించకుండా కాలయాపన చేస్తున్నాడు. అనుమానం వచ్చిన బాధితులు వేళాంగి రాజును నిలదీయడంతో అసభ్యంగా మాట్లాడటంతో పాటు తమపై బెదిరింపులకు సైతం పాల్పడినట్లు మంగళగిరి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# సమస్యల పరిష్కారానికే తొలి అడుగు కార్యక్రమం

**ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య**

చీరాల జులై 23( లక్ష్యం న్యూస్) రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టడం జరిగిందని శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. గురువారం స్థానిక మున్సిపాలిటీ 29వ వార్డ్ నందు నిర్వహించిన తొలి అడుగు" కార్యక్రమంను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు, వార్డు టిడిపి నాయకులు వేణు ఉన్నారు. కార్యక్రమంలో మొదటగా ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సంవత్సర



కాలంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేసిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించి ముద్రించిన కరపత్రాలను ఎమ్మెల్యే స్వయంగా వార్డు ప్రజల అందజేశారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని స్థానిక అధికారులను ఆదేశించడం జరిగింది. కార్యక్రమమును ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి వేయడం జరిగిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం దిశగా నడిపిస్తున్నారని తెలియజేశారు. ఈనాటి కార్యక్రమంలో ఇంకా ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్దన్, మండల పార్టీ అధ్యక్షులు గంజి పురుషోత్తం, పిఎసిఎస్ చైర్మన్ కోటి మోహన్ కృష్ణ, అధికారులు మరియు స్థానిక తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు

# రాజకీయాల్లోనే కాదు సినిమా రంగంలో కూడా హరి హరుడే

మంగళగిరి తాడేపల్లి జూలై 24 (లక్ష్యం న్యూస్)రాజకీయాల్లోనే కాదు సినిమా రంగంలో కూడా హరి హరుడేతాజాగా విడుదలైన హరి హర వీర మల్లు విడుదల సందర్భంగా రాష్ట్ర డిప్యూటీ సీఎం అభిమాన కథానాయకుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సినిమా విడుదల సందర్భంగా అంబరాని అంటిన సంబరాలుజనసేన మంగళగిరి నియోజకవర్గ నాయకులు జొన్న రాజేష్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ఏపి మెడికల్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ చిల్లపల్లి శ్రీనివాసరావు హాజరయ్యారుచిల్లపల్లి శ్రీనివాసరావు సమక్షంలో తీన్మార్,బాణసంచా కాల్చి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కేకు కట్టి చేసి సంబరాలు నిర్వహించారుఅటు సినిమా ఇండస్ట్రీ లోను ఇటు రాజకీయ ఇండస్ట్రీ లోను పవన్ కళ్యాణ్ కు ప్రజాదరణ ప్రజా ఆశీస్సులు ప్రజల అండదండలు ఉన్నాయి అని చిల్లపల్లి శ్రీనివాసరావు జొన్న రాజేష్ తెలిపారుథియేటర్ ప్రాంగణమే కాకుండా పరిసర ప్రాంతాల్లో కూడా ఒక పండుగ వాతావరణం చోటు చేసుకుందిఅనంతరం అభిమానులు కేరింతల నడుమ ప్రీమియర్ షో ఉత్సాహ భరిత వాతావరణంలో అభిమానుల సందడి నడుమ నిర్వహించారుఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ కో ఆర్డినేటర్ చవ్వకుల కొటేష్ బాబు,మండల అధ్యక్షుడు సామల నాగేశ్వరరావు,గ్రామ అధ్యక్షుడు శిగిరిశెట్టి రాజా రమేష్,19 వార్డు ఉపాధ్యక్షులు వీరిశెట్టి వెంకటేశ్వరావు, జనసైనికలు జొన్న సురేష్,గాజుల సాయి తేజ,గాజుల సురేష్,సామల శశి తదితరులు పాల్గొన్నారు










# విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

తెనాలి జులై24(లక్ష్యం న్యూస్)వేజళ్ల వెంకటసుబ్బారావు స్మారక విద్యా ట్రస్టు ఆధ్వర్యంలో స్వర్గీయ వేజళ్ల వెంకట సుబ్బారావు 11 వ వర్ధంతి సందర్భంగా స్థానిక బిసి కాలనీలో ఉన్న వేజళ్ల వెంకట సుబ్బారావు స్పెషల్ పురపాలక ప్రాథమిక పాఠశాలల లోని విద్యార్థులు కు విద్యాసామాగ్రి వ్రాత పుస్తకాలు, కలర్ క్రేయాన్స్, డ్రాయింగ్ పుస్తకాలను జాతీయ అవార్డు గ్రహీత వేజళ్ల ఉమామహేశ్వర్ అందించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర్ మాట్లాడుతూ వేజళ్ల వెంకట సుబ్బారావు వ్యవసాయ విస్తరణ అధికారిగా పనిచేసినప్పటికి , విద్యారంగం పై ఉన్న ఆసక్తితో ప్రతి సంవత్సరం పాఠశాల విద్యార్థులకు ఉచిత దుస్తులు, పుస్తకాలు అందించటమే కాకుండా ప్రతిభ పారితోషికాలు అందించేవారని, కోగంటి శివయ్య హైస్కూలు లో సరస్వతీ మందిరం ను, చెంచురామానాయుడు హైస్కూలులో త్రాగు నీటి కుళాయిలను ఏర్పాటు చేసారని,వారు మరణించిన తరువాత వారి స్ఫూర్తితో పేద పిల్లలు విద్యకు దూరము కాకూడదనే ఉద్దేశంతో ఈ బిసికాలని పిల్లల కోసం 2017 సం.లో తెనాలి పురపాలక సంఘం ఆధ్వర్యంలో వారి జ్ఞాపకార్థం పురపాలక ప్రాథమిక పాఠశాలను ఏర్పరిచినట్లు జాతీయ అవార్డు గ్రహీత ఉమామహేశ్వర్ తెలిపారు. పాఠశాల పునఃప్రారంభమైన నేపథ్యంలో ఈ రోజున గత సంవత్సరంలో వివిధ తరగతుల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు




ఎకడమిక్ అచీవ్ మెంట్ అవార్డు తో సత్కరించారు. బాలల సాహిత్యం పట్ల అవగాహన, నైతిక విలువలు పెంపొందించడానికి విద్యార్థులకు గ్రంథాలయ పుస్తకాలను, పర్యావరణ పరిరక్షణ కై ప్లాస్టిక్ వినియోగ అనర్థాలను వివరించి చేతి గుడ్డ సంచులను , ప్రకృతి సమతుల్యత కై మొక్కలు ను పెంచాలని సూచిస్తూ పిల్లలకు మొక్కలు పంపిణీ చేసి,వాటిని నాటి పెంచే భాధ్యత తీసుకోవాలని సూచించారు. బాల్యము ఆహ్లాదకరంగా గడపటానికి చిత్రలేఖనం, ఆటలు దోహదపడతాయని ఆత్మీయ అతిథిగా విచ్చేసిన ఓంకార్ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయని నాగమణి, ఉపాధ్యాయులు పద్మజ,నాగేంద్ర బాబు విద్యా కమిటీ చైర్మన్ మమత ,ట్రస్టు సభ్యులు శ్రీదేవి,బి. శివరామకృష్ణ, వేజళ్ల ఝాన్సిలక్ష్మి , బి.ప్రసాద్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నవయుగ కవిచక్రవర్తి గుర్రం జాషువకు నివాళి

తెనాలిజులై24(లక్ష్యం న్యూస్) గుర్రం జాషువ విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో నవయుగ కవిచక్రవర్తి గుర్రం జాషువ 54వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం ఉదయం స్థానిక బస్టాండ్ వద్ద జాషువ చౌక్ లో గల జాషువ విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పవర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సిజిఎం కొండమూది సుధీర్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజాభివృద్ధికి దోహదపడాలనే స్ఫూర్తిని మహాకవి జాషువ తన కవితల ద్వారా కల్గించారని అన్నారు. భరతజాతి గర్వించదగిన విశ్వకవి గుర్రం జాషువ నవ సమాజానికి పునాది వేసిన కవీశ్వరుడు అని సుధీర్ బాబు అన్నారు. తెనాలి మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ అత్తోట నాగవేణి మాట్లాడుతూ మానవతా విలువలు కలిగి, సమాజహితాన్ని కోరే రచనలు చేసిన పద్మభూషణ్ జాషువ కారణజన్ముడని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గుర్రం జాషువా విజ్ఞాన సమితి




ప్రధాన కార్యదర్శి పినపాటి రవికుమార్, ఉపాధ్యక్షుడు వేజండ్ల రత్నం, కొండమూది రమేష్, పి. రాజేంద్రప్రసాద్, బాలసాహితీవేత్త షేక్ అబ్దుల్ హాకీం జాని, న్యాయవాదులు ఇందుపల్లి రాజారాం, బి. ప్రసాద్, వేజండ్ల శ్రీనివాస్, ఏ. శ్రీనివాసరావు, ఆర్టీసీ ప్రేమ్కుమార్, గరికపాటి సుబ్బారావు, సుద్దపల్లి వెంకయ్య, ఐనాల మల్లేశ్వరరావు, పాల్రాజ్, జయరావ్, విన్సెంట్ కుమార్, అత్తోట శ్యామ్బాబు, కనపర్తి దేవిడ్, ఆర్. అండ్.బి రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

శుక్రవారం 25 జూలై 2025

# మంగళగిరి వాసులకు విజ్ఞానం..

మంగళగిరి జూలై 24(లక్ష్యం న్యూస్)మంగళగిరి, తాడేపల్లి నగర వాసులకు ఓ వైపు వినోదం.. మరో వైపు విజ్ఞానం అందించేందుకు చేపట్టిన పనులు ఊపందుకున్నాయి. మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు, కాసేపు సేద తీరేందుకు ఉద్యాన వనం, గ్రంథాలయాలు ఎంతో అవసరం. వీటిని ప్రజలకు చేరువ చేయాలని మంగళగిరి ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ గారు సంకల్పించారు. ఇందులో భాగంగా పనులు కార్య రూపం దాల్చడంతో హర్షం వ్యక్తమవుతోంది.

రూ.9 కోట్లతో అధునాతన పార్కు

పేదలు నివసించే లక్ష్మీనృసింహ కాలనీలో తొలి విడతలో రూ.1.25 కోట్లతో ఇప్పటికే ఉద్యాన వనం ఏర్పాటు చేసి వినోదం అందించారు. అలాగే నగరవాసుల కోసం మంగళగిరి టిడ్కో గృహ సముదాయం వద్ద రూ.9 కోట్లతో సుందరమైన పార్కు నిర్మాణ పనులు చేపట్టారు. ఇందులో చిన్నా రులు ఆడుకోవడానికి, పెద్దలు వ్యాయామం చేసుకోవడానికి వీలుగా ఏర్పాట్లు చేస్తున్నారు. వాకింగ్ ట్రాక్లు నిర్మించనున్నారు. అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ నిధులతో పనులు వేగవంతం చేశారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఈ పనులు పూర్తి చేయాలని అధికారులు నిర్ణయించారు.రాజధానికి




ముఖద్వారంగా ఉన్న మంగళగిరి జనాభా లక్ష వరకు ఉంటుంది. కూటమి ప్రభుత్వంవచ్చిన తరువాత రాజధాని నిర్మాణ పనులు ఊపం దుకున్నాయి. దానికి అతిచేరువులోనే మంగళగిరి ఉంది. దీనికితోడు వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఈ ప్రాంతంలోనే విస్తరించి ఉన్నాయి. ఇక్కడ పనుల కోసం రాష్ట్రం నలు మూలల నుంచి ఎక్కువమంది తరలి వస్తుంటారు. కానీ వారు కొద్దిసేపు కూర్చుని ఉపశమనం పొందేందుకు జాగా లేదు. ఈ పార్కు పనులు పూర్తయితే వీరికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.

రూ.1.3 కోట్లతో ఆధునిక గ్రంథాలయం

ఎంతో మందికి విజ్ఞానాన్ని అందించే శాఖా గ్రంథాలయం అభివృద్ధికి నోచుకోలేదు. విద్యలో మారుతున్న పరిస్థితులకు తగ్గట్టుగా పోటీపడా లంటే అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉండడం లేదు. దీనిని దృష్టిలో ఉంచుకుని పానకాలస్వామి మెట్లమార్గంలో ఉన్న శాఖా గ్రంథాలయాన్ని మోడల్గా తీర్చిదిద్దేందుకు మంత్రి నారా లోకేష్ నిర్ణయించారు. రెండంతస్తులుగా దీని నిర్మాణం చేపట్టారు. ఇందుకు రూ.1.50 కోట్లు వెచ్చిస్తున్నారు. డిజిటల్ విధానంలో పుస్తకాలు అందుబాటులో ఉంచేందుకు కసరత్తు చేస్తున్నారు. దీనిని మూడు నెలల్లో పూర్తి చేయాలని భావిస్తున్నారు.

# విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

తెనాలి జులై24(లక్ష్యం న్యూస్)వేజళ్ల వెంకటసుబ్బారావు స్మారక విద్యా ట్రస్టు ఆధ్వర్యంలో స్వర్గీయ వేజళ్ల వెంకట సుబ్బారావు 11 వ వర్ధంతి సందర్భంగా స్థానిక బిసి కాలనీలో ఉన్న వేజళ్ల వెంకట సుబ్బారావు స్పెషల్ పురపాలక ప్రాథమిక పాఠశాలల లోని విద్యార్థులు కు విద్యాసామాగ్రి వ్రాత పుస్తకాలు, కలర్ క్రేయాన్స్, డ్రాయింగ్ పుస్తకాలను జాతీయ అవార్డు గ్రహీత వేజళ్ల ఉమామహేశ్వర్ అందించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర్ మాట్లాడుతూ వేజళ్ల వెంకట సుబ్బారావు వ్యవసాయ విస్తరణ అధికారిగా పనిచేసినప్పటికి , విద్యారంగం పై ఉన్న ఆసక్తితో ప్రతి సంవత్సరం పాఠశాల విద్యార్థులకు ఉచిత దుస్తులు, పుస్తకాలు అందించటమే కాకుండా ప్రతిభ పారితోషికాలు అందించేవారని, కోగంటి శివయ్య హైస్కూలు లో సరస్వతీ మందిరం ను, చెంచురామానాయుడు హైస్కూలులో త్రాగు నీటి కుళాయిలను ఏర్పాటు చేసారని,వారు మరణించిన తరువాత వారి స్పూర్తితో పేద




పిల్లలు విద్యకు దూరము కాకూడదనే ఉద్దేశంతో ఈ బిసికాలని పిల్లల కోసం 2017 సం.లో తెనాలి పురపాలక సంఘం ఆధ్వర్యంలో వారి జ్ఞాపకార్థం పురపాలక ప్రాథమిక పాఠశాలను ఏర్పరిచినట్లు జాతీయ అవార్డు గ్రహీత ఉమామహేశ్వర్ తెలిపారు. పాఠశాల పునఃప్రారంభమైన నేపథ్యంలో ఈ రోజున గత సంవత్సరంలో వివిధ తరగతుల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు ఎకడమిక్ అచీవ్ మెంట్ అవార్డు తో సత్కరించారు. బాలల సాహిత్యం పట్ల అవగాహన, నైతిక విలువలు పెంపొందించడానికి విద్యార్థులకు గ్రంథాలయ పుస్తకాలను, పర్యావరణ పరిరక్షణ కై ప్లాస్టిక్ వినియోగ అనర్థాలను వివరించి చేతి గుడ్డ సంచులను , ప్రకృతి సమతుల్యత కై మొక్కలు ను పెంచాలని సూచిస్తూ పిల్లలకు మొక్కలు పంపిణీ చేసి,వాటిని నాటి పెంచే భాధ్యత తీసుకోవాలని సూచించారు. బాల్యము ఆహ్లాదకరంగా గడపటానికి చిత్రలేఖనం, ఆటలు దోహదపడతాయని ఆత్మీయ అతిథిగా విచ్చేసిన ఓంకార్ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయని నాగమణి, ఉపాధ్యాయులు పద్మజ,నాగేంద్ర బాబు విద్యా కమిటీ చైర్మన్ మమత ,ట్రస్టు సభ్యులు శ్రీదేవి,బి. శివరామకృష్ణ, వేజళ్ల ఝాన్సిలక్ష్మి , బి.ప్రసాద్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు జీవనాధారం సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలోమాకీనామ్ సే ఎక్ పేడ్ కార్యక్రమం

తెనాలిజులై(లక్ష్యం న్యూస్) మేరాయువబారత్(మైబారత్), సాయిమంగావెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం జగడిగుంటపాలెంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ.క ళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా సాయిమంగావెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కంకిపాటి రమేష్ కుమార్ మాట్లాడుతూ గౌరవబారత ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆశయాలకు అనుగుణంగా ప్రతివిద్యార్ధి తమ తల్లికి గుర్తుగా ఒక్క మొక్కనాటే కార్యక్రమానికి మాసంస్థ అంకురార్పణ చేయడం అనందదాయకం అన్నారు.విద్యార్థులను సమాజహితమైన కార్యక్రమంలో వారిని బాగస్వామ్యంచేయడం ప్రదాని దూరదృష్టికి నిదర్శనం అన్నారు. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా దేశ ప్రధాని




నరేంద్ర మోడీ ఢిల్లీలోని బుద్ధ జయంతి పార్క్ లో రావిచెట్టు నాటడంతో ఏక్ పెడ్ మా కె నామ్ ప్రచారాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. దేశంలో అటవీ విస్తీరణాన్ని పెంచేలా పచ్చని చెట్లను నాటాలని కోరారు.కార్యక్రమంలో కళాశాల కార్యనిర్వహణాధికారి కె శ్యామ్ సుందర్, అధ్యాపకులు గేరా రాజు ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు ఓతుకోలుమార్కండేయులుసత్యం శివం సుందరం వ్యవస్థాపకులు తన్నీరు శివ శంకర్,బొండదామోదరరావుసాయి మంగావెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి బి.సుధాకర్ సభ్యులు బి. రామకృష్ణారెడ్డి, ఎ సత్యదేవ్, షేక్ జానీ బాషా,గంజి శివ భుజంగ ప్రభాకర్,పోలిశెట్టి.వెంకటేశ్వరరావు తోపాటు పలువుర ఆద్యాపకులు,నాన్ టీచంగ్ సిబ్బంది,కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి..

## మండల విద్యాశాఖ అధికారి ఏ శ్రీనివాసరావు

చిలకలూరిపేట జూలై 24( లక్ష్యం న్యూస్): వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం గురించి ప్రతి ఒక్క పౌరుడు, అదేవిధంగా ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని చిలకలూరిపేట మండల విద్యాశాఖ అధికారి ఏ శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు గురువారం కన్స్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం వారు రూపొందించిన పోస్టర్లను కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 వినియోగదారుల హక్కుల రక్షణ



చట్టం ఎంతో పటిష్టమైనదని అన్నారువినియోగదారుడు తను నష్టపోయినప్పుడు చాలా తక్కువ ఖర్చుతో వినియోగదారుల కోర్టు ద్వారా నష్టపరిహారం మరియు, మానసికమైన వ్యధకు కూడా పరిహారం పొందవచ్చునని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు స్ట్రీట్ ఫుడ్ తినడం ఆరోగ్యానికి హానికరమని అన్నారు. కల్తీ ఆహారం గురించి, తూకాలలో వ్యత్యాసాలు, తదితర అంశాలపై ఫోరం సభ్యులు అవగాహన కల్పించడం అభినందనీయమని అన్నారు. ఉన్నతాధికారులను సంప్రదించి విద్యార్థులకు ఈ చటం గురించి అవగాహన తరగతులు వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫోరం వంటి సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం సంస్థ ఆధ్వర్యంలో సభ్యులు కేబి రోడ్ లోగల పెట్రోల్ బంకు వద్ద ప్రజలకు వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 రత్నకళ, కన్స్యూమర్ రైట్ ప్రొటె క్షన్ ఫోరం అధ్యక్షుడు మురికిపూడి ప్రసాద్, సిఆర్పిఎఫ్ఐ పల్నాడు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి రవి, నాయక్, కోశాధికారి బేబీ విక్రమ్, కార్యదర్శి గాలయ్య, సహాయ కార్యదర్శి పొన్నం శ్రీనివాసరావుతదితరులు పాల్గొన్నారు.

# గార్డ్స్ సొసైటీ ఆధ్వర్యంలో మహాకవి జాషువా వర్ధంతి కార్యక్రమం

చిలకలూరిపేట జిల్లా 24 (లక్ష్యం న్యూస్):చందమామ పత్రికకు సహాయ సంపాదకులుగా పనిచేయడం వలన బాలసాహిత్యంపై మక్కువ ఏర్పడిందని, బాల్యం నుండే కథలు రాసే అలవాటు వుండేదని ఈ యాదాది బాల సాహిత్యంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డా. గంగిశెట్టి శివకుమార్ అన్నారు. స్థానిక జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో మహాకవి జాషువ 55వ వర్ధంతి సందర్భంగా స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంపై జాషువ విసిరిన కవిత్వం దళిత జాతిని జాగృతం చేసి అగ్రపీఠంపై నిలబెటిందన్నారు..సామాజిక సత్యాలను కవిత్వంలో మేళవించి, సమాజోద్ధరణకు పూనుకున్న నవయుగ కవి చక్రవర్తి జాషువ అని శివకుమార్ అన్నారు. ఇందులో భాగంగా



తనకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు తెచ్చిపెట్టిన "కబుర్ల దేవత" పుస్తకంలోని విశేషాలను వివరించారు.. మరో వక్త విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు అజయ్ బాబు మాట్లాడుతూ దళితుల ఆక్రందనలు, ఆకలి కేకలు కవిత్వీకరించి, అనాథలను,, అభాగ్యులను కవితా వస్తువులుగా ఎన్నుకుని ఎక్కుపెట్టిన సమాజాన్ని వెక్కిరించి, ధిక్కరించిన కవిదిగ్గజం జాషువ అన్నారు. తొలుత పట్టణ ప్రముఖులు తోట రామచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో జాషువ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గంగిశెట్టి శివకుమార్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, మెడల్స్ అందజేశారు. రిటైడ్ ఎక్సైజ్ సి. ఐ గోరంట్ల నారాయణ జాషువ పద్యాలు పాడి వినిపించారు. కార్యక్రమానికి సాహితీ విమర్శకులు డా.పీవీ సుబ్బారావు అధ్యక్షత వహించగా గార్డ్స్ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, సలహాదారులు దాసరి చిట్టిబాబు, దార్ల బుజ్జిబాబు, చుక్కా విన్సెంట్ పాల్, దారా కొండయ్య, బొప్పుడి వెంకటేశ్వర్లు తంగళ్ళ సుధాకర హరిప్రసాద్, జనక్రాంతి గౌస్ తదితరులున్నారు.

## కేటిఆర్ జన్మదిన సందర్భంగా కేసీఆర్ కిట్లను అందజేసిన ఎమెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్ జులై 24 (లక్ష్యం ప్రతినిధి)కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా గిఫ్ట్ స్మైల్ కార్యక్రమం భాగంగా శంభీపూర్ లోని కార్యాలయంలో కేసీఆర్ కిట్లను తల్లి బిడ్డలకు అందజేసిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ కార్యక్రమములో కార్పొరేటర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..లి

## బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం , భారీ వర్ష సూచన

### ఏపీలో వచ్చే 2 రోజులు భారీ వర్షాలు, పిడుగులు పడే అవకాశం ఉంది అని హెచ్చరికలు జారీ

విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి జూలై 24.విశాఖపట్నం: పశ్చిమమధ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతం మీదుగా ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది.దీని ప్రభావంతో రానున్న రెండు రోజులు ఉత్తరాంధ్రలో పలుచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు, కోస్తాంధ్రలో అక్కడక్కడ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని డిజాస్టర్ మేనేజ్మెంట్ హెచ్చరికలు జారీ చేసింది.ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తుంది. పిడుగులతో కూడిన వర్షాలు నేపథ్యంలో చెట్లు, టవర్స్, పోల్స్ క్రింద, బహిరంగ ప్రదేశాల్లో నిలబడరాదు.రేపు, ఎల్లుండి శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో పలుచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు,కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది.. మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది అని వాతావరణ శాఖ తెలియచేశారు.

## మహాకవి గుర్రం జాషువాకు ఘన నివాళులర్పించిన:ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ



నరసరావుపేట జులై 24 (లక్ష్యం న్యూస్)::మహాకవి గుర్రం జాషువా 54వ వర్ధంతి సందర్భంగా పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, నరసరావుపేట పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ సల్లగుళ్ల సతీష్ మాదిగ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా అడపా మోహన్ మాదిగ మాట్లాడుతూ, జాషువా తన కవిత్వం ద్వారా సమాజంలోని అసమానతలు, అంటరానితనంపై పోరాడారని, ఆయన రచనలు ఆనాటి సమాజానికి దిక్సూచిగా నిలిచాయని కొనియాడారు.జాషువా స్ఫూర్తితో దళిత వర్గాల హక్కుల కోసం పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోసల్లగుళ్ల సతీష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం అమలు జరుగుతున్న విధానం సంతృప్తికరం... ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు.



బాపట్ల జూలై 24 ( లక్ష్యం న్యూస్)బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం వెన్నెలగంటి నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అమలు జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు ఆకస్మికంగా తనిఖీ చేసి ఆహారపదార్థాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్త పరిచారు. విద్యార్థిని విద్యార్థులతో, ఉపాధ్యాయులతో మధ్యాహ్న భోజనం పథకం క్రింద అందిస్తున్న ఆహార పదార్థాల విషయం పై ఎంపీటీసీ తాండ్ర ముచ్చటించారు. ఇదేవిధంగా పిల్లలకు రుచికరంగా ను మరియు శుచికరంగానూ ఆహారాన్ని అందించాలి అని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఎంపీటీసీ తాండ్ర కోరారు. విద్యార్థిని విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల విషయం లోనూ మరియు మధ్యాహ్న భోజన పథకంను పాఠశాలలో పటిష్టంగా అమలు జరిపే విధంగా పర్యవేక్షిస్తున్న ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ ను ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు అభినందించారు.

## పిల్లర్ అఫ్ రోటరీ 2024-2025 అవార్డు అందుకున్న ఏలూరి




బాపట్ల జూలై 24 ( లక్ష్యం న్యూస్)లిలిఅహర్నిశలు రోటరీ క్లబ్ కార్యక్రమాల్లో పాల్గొంటూ రోటరీ లో తన కంటూ ఒక ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్న రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల సీనియర్ సభ్యులు, డిస్టిక్ 3150 సభ్యులు ఏలూరు హరిబాబు రోటరీలో ప్రతిష్టాత్మకమైన పిల్లర్ ఆఫ్ రోటరీ 2024-2025 అవార్డును రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, కొత్త సుబ్బారావు, మరియు రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల సభ్యులుచే ఈరోజు అందుకోవడం జరిగింది... హైదరాబాదులో జూన్ 30వ తేదీ జరిగిన అవార్డు ఫంక్షన్ లో విదేశీ పర్యటనలో ఉండటం వలన ఏలూరు ఈ అవార్డును రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ చేతులు మీదుగా ఈ అవార్డు స్వయంగా అందుకోలేకపోయారు.. ఈరోజు రోటరీ సర్వసభ్య సమావేశంలో ఏలూరు ఈ అవార్డుని అనుకోవడం జరిగింది.. లిఈ కార్యక్రమం లో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, కోశాధికారి కొత్త సుబ్బారావు, సీనియర్ రొటేరియన్ బూర్లె రామ సుబ్బారావు, జిట్టా శ్రీనివాసరావు,జులగంటి వెంకట కృష్ణారావు,ఎస్ రమేష్ బాబు, కొల్లా శ్రీనివాసరావు, కోళ్లపూడి ఉపేంద్ర గుప్తా, మోరిశెట్టి సుధీర్ కుమార్, తాళ్లూరి మల్లికార్జునరావు, మస్తాన్ వలి, కోళ్లపూడి బాలాజీ, వెంకటేశ్వరరావు, పిన్నిబోయిన శ్రీమన్నారాయణ, తటవర్తి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు

## గుఱ్ఱం జాషువా చిత్ర పటానికి నివాళులు అర్పిచిన జాషువా సేవా సమితి సభ్యులు

### సమాజంలోని సామాజిక రుగ్మతలను తన కలంతో ఎదుర్కొన్న కవి జాషువా: దర్శనపు శామ్యూల్

### గబ్బిలం రచన ద్వారా సమాజంలో ఉన్న కుల వివక్షతను పారద్రోలడానికి కృషి చేసిన కవి జాషువా:తుడిమెల్ల వెంకటయ్య




మంగళగిరి జూలై 24(లక్ష్యం న్యూస్)వయుగ కవి చక్రవర్తి గుఱ్ఱం జాషువా వర్ధంతి సందర్భంగా గుఱ్ఱం జాషువా సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం తాడేపల్లిలోని జాషువా సేవా సమితి కార్యాలయంలో జాషువా చిత్ర పటానికి నేతలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జాషువా సేవా సమితి అధ్యక్షులు దర్శనపు శామ్యూల్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల శ్రేయస్సుకు జాషువా చేసిన కృషినివివరించారు.జాషువా సమాజంలోని సామాజిక రుగ్మతలను తన కలంతో ఎదుర్కొన్నారని అన్నారు.జాషువా ఎన్నో పదవులు అలంకరించినా ఆయనకి కూడా అవమానాలు తప్పలేదన్నారు.చిన్నప్పుడు అనేక అవమానాలు,అవహేళనలు ఎదుర్కొన్నారని,అనేక కవితలు, కావ్యాలను రచించిన వ్యక్తి జాషువా అని కొనియాడారు. జాషువా సేవా సమితి కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య మాట్లాడుతూ కుల వ్యవస్థకు వ్యతిరేకంగా జాషువా పోరాడారన్నారు. తన సాహిత్యంతో సమాజంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారన్నారు. జాషువా బాటలో పయనిం చాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో గుఱ్ఱం జాషువా సేవా సమితి కోశాధికారిచొప్పర బుల్లిబాబు, డైరెక్టర్ పెరికే బాబు,ముదిగొండ ప్రకాష్, మేకల సర్వేశ్వరరావు,బుదాల బాబు,తదితరులు పాల్గొన్నారు

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక



## విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి చేయాలి.... ఎండి. ఖాసిం...



వెల్దుర్తి జులై 24లక్ష్యం ప్రతినిది వెల్దుర్తి మండలం లోని గుండ్లపాడు లో గల మోడల్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఎండి ఖాసిం తనిఖీ చేశారు . ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యం పరిశీలించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాసరావు ఉదయము, సాయంత్రం పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందుకు వారిని అభినందించారు. ఈ సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులు అందరూ విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని పాఠశాలల్లో ఉపాధ్యాయులు తొమ్మిది గంటల లోపు తమ హాజరు ,విద్యార్థుల హాజరు నమోదు చేయాలని ఎటువంటి అల సత్వం వహించవద్దని ఎండి ఖాసిం అన్నారు. విద్యార్థుల స్థాయిని బట్టి సామర్థ్యాలు కలిగే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని మండలాన్ని జిల్లాలోనే అగ్రస్థానంలో ఉండే విధంగా కృషి చేయాలని అన్నారు.

## బంగారమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట జూలై 24( లక్ష్యం న్యూస్):రూరల్ మండలం యడవల్లి గ్రామ సీనియర్ నాయకులు ఆలా శేషయ్య సతీమణి బంగారమ్మ నిన్న స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొన్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వారి స్వగృహం వద్ద ఉన్న బంగారమ్మ పార్థీవ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించరు. వారి వెంట వేజర్ల కోటేశ్వరరావు , గాయాల నాగయ్య , కొమిరిశెట్టి శ్రీను , తోట పుల్లారావు , ముత్యాల వెంకయ్య , ముత్యాల రామారావు , మహంకాళి వెంకయ్య, మహంకాళి సుబ్బారావు తదితరులున్నారు.

## ప్రధాన్ మంత్రి జనజాతీయ వికాస్ మిషన్ (పీఎంజీవీఎం) అమలులో ఏపీ ఉత్తమం

నరసరావుపేట లక్ష్యం జూలై 24:::నరసరావుపేట ఎంపీ, లోక్‌సభలో తెలుగు దేశం పార్టీ (టీడీపీ) ఫ్లోర్ లీడర్ లావు శ్రీ కృష్ణదేవరాయలు పార్లమెంట్ సమావేశాల్లో ప్రధాన్ మంత్రి జనజాతీయ వికాస్ మిషన్ (పీఎంజీవీఎం) అమలుపై లేవనెత్తిన ప్రశ్నకు సమాధానంగా గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రాష్ట్రాలవారీగా మిషన్ అమలుపై సమగ్ర సమాచారం సమర్పించింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మిషన్ అమలులో ఉత్తమంగా ప్రదర్శన చేసిన రాష్ట్రాలలో ఒకటిగా నిలిచిందని వెల్లడించింది. 2018%-%19 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి రూ.709.50 లక్షల నిధులతో పాటు, 115 హాట్ బజార్లు, ఒక నిల్వ సదుపాయం (స్టోరేజ్ ఫెసిలిటీ), ఒక అదనపు మౌలిక వసతి మంజూరు చేయడం జరిగిందని వెల్లడించింది. ఈ చర్యల ద్వారా గిరిజన మార్కెట్లను బలోపేతం చేసి, విలువ చైన్‌లకు చేరువయ్యే అవకాశాలను పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నామని సంబంధిందిత మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2023%-%25 కాలంలో రాష్ట్రంలో 8 గిరిజన కళాకారుల మేళాలు నిర్వహించారని, ఇవి గిరిజన ఉత్పత్తులకు ప్రాచుర్యం కల్పించడం, జీవనోపాధిని మెరుగుపరచడం మరియు కళాకారుల మార్కెట్ లభ్యతను పెంచడంలో ముఖ్య పాత్ర పోషించాయని తెలియజేసారు. జాతీయ స్థాయిలో చూస్తే, ఇప్పటివరకు 1,372 ఆధునిక హాట్లు, 639 నిల్వ సదుపాయాలు మరియు 22 అదనపు మౌలిక వసతుల ప్రాజెక్టులు మంజూరయ్యాయని వెల్లడించింది. ట్రైఫెడ్ తన ప్రచార కార్యక్రమాలను బలపరచడంతో పాటు 2023%-%24లో 61 కళాకారుల మేళాలు, 20 ప్రదర్శనలు నిర్వహించగా, 2023%-%25లో ఇప్పటివరకు 18 మేళాలు మరియు 30 ప్రదర్శనలు నిర్వహించడం జరిగిందని రిపోర్టులో వెల్లడించింది. ఈ సందర్భంగా లావు శ్రీ కృష్ణదేవరాయలు గారు మంత్రిత్వ శాఖ మరియు ట్రైఫెడ్‌ను అభినందిస్తూ, నిధుల సమయోచిత వినియోగం, సమర్థవంతమైన పర్యవేక్షణ మరియు గిరిజన సముదాయాల సాంఘిక%-%ఆర్థిక అభివృద్ధికి నిరంతర సహకారం అవసరమని హితవు పలికారు.

## దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రం గా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీనృసింహ స్వామివారి పుణ్య క్షేత్రం వైభవంగా శ్రీ స్వామివారి స్వర్ణ పుష్పార్చన



పెందుర్తి లక్ష్యం ప్రతినిధి జూలై 24.విశాఖపట్నం :సింహాచలం ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు పుష్పాలతో అత్యంత వైభవంగా స్వర్ణ పుష్పార్చన జరిపబడింది.స్వర్ణ పుష్పార్చన లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చన ను తిలకించారు. సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతః కాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపము లో వేదిక పై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణ పుష్పార్చన , సేవ వైభవంగా నిర్వహించారు.

# ఆగస్టు 2, 3న విజ్ఞాన్స్ యూనివర్సిటీ స్నాతకోత్సవాలు

చేబ్రోలు లక్ష్యం జులై 24::ముఖ్య అతిథిలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, ఐఐఎం రాయ్‌పూర్ మాజీ డైరక్టర్ డాక్టర్ రామ్ కుమార్ కాకానిగౌరవ అతిథులుగా హైదరాబాద్‌లోని ఐల్యాబ్స్ గ్రూప్ ఫౌండర్ చింతలపాటి శ్రీనివాసరాజు, హైదరాబాద్‌లోని జెన్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ అట్లూరి, మ్యూజిక్ గురు, ఇండియన్ ప్లేబాక్ సింగర్ కంపోజర్, లిటిల్ మ్యాజిసియన్స్ అకాడమీ ఫౌండర్ డాక్టర్ కొమండూరి రామాచారి, విజయవాడలోని ఆర్‌ఆర్ స్పోర్ట్స్ ఫౌండర్ గల్లా రాధా రాణి

నలుగురికి గౌరవ డాక్టరేట్లు ప్రధానం

3200 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీలు

ఆగస్టు 2వ తేదీ శనివారం విజ్ఞాన్స్ యూనివర్సిటీ 13వ స్నాతకోత్సవం, ఆగస్టు 3వ తేదీ ఆదివారం విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ 3వ మరియు పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్ మొదటి స్నాతకోత్సవాలను కలిపి సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ గురువారం తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ ఆగస్టు 2న జరిగే 13వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ , గౌరవ అతిథులుగా హైదరాబాద్‌లోని ఐల్యాబ్స్ గ్రూప్ ఫౌండర్ చింతలపాటి శ్రీనివాసరాజు, హైదరాబాద్‌లోని జెన్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ అట్లూరి, మ్యూజిక్ గురు, ఇండియన్ ప్లేబాక్ సింగర్ కంపోజర్, లిటిల్ మ్యాజిసియన్స్ అకాడమీ ఫౌండర్ డాక్టర్ కొమండూరి రామాచారి హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఆగస్టు 3న జరిగే ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ 3వ, పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్ మొదటి స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా ఐఐఎం రాయ్‌పూర్ మాజీ డైరక్టర్ డాక్టర్ రామ్ కుమార్ కాకాని, గౌరవ అతిథిగా విజయవాడలోని ఆర్‌ఆర్ స్పోర్ట్స్ ఫౌండర్ గల్లా రాధా రాణి హాజరవుతున్నారని తెలియజేసారు.

3200 మందికి పైగా డిగ్రీలు అందజేత



ఆగస్టు 2న జరిగే 13వ స్నాతకోత్సవం సందర్భంగా తమ యూనివర్సిటీ 2000 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయనుందని వైస్ చాన్స్‌లర్ తెలిపారు. 13వ స్నాతకోత్సవం సందర్భంగా 26 మంది విద్యార్థులకు బ్రాంచ్‌ల వారీగా అత్యుత్తమ ప్రతిభ చూపిన వారికి బంగారు పతకాలు అందజేస్తామన్నారు. వీటితో పాటు బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ మెడల్, ఎండోమెంట్ అవార్డులు, బహుముఖ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి చైర్మన్ బంగారు పతకం, బెస్ట్ ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, సోషల్ ఎంగేజ్‌మెంట్ అవార్డు, బెస్ట్ లీడర్ మెడల్స్ ఉంటాయన్నారు. వివిధ విభాగాలలో అద్భుత ప్రతిభ చూపిన విద్యార్థులకు కూడా ప్రత్యేక బహుమతులు ఇస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 3న జరిగే ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ 3వ, పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్ మొదటి స్నాతకోత్సవం సందర్భంగా తమ యూనివర్సిటీ 1200 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయనుందని వైస్ చాన్స్‌లర్ తెలిపారు.

నలుగురికి గౌరవ డాక్టరేట్లు

13 స్నాతకోత్సవాన్ని పురస్కరించుకుని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వివిధ రంగాలలో వారు అందించిన సేవలు, కృషికు గాను ముగ్గురు ప్రముఖులకు గౌరవ డాక్టరేట్‌లను ప్రధానం చేయనుందని తెలిపారు. హైదరాబాద్‌లోని ఐల్యాబ్స్ గ్రూప్ ఫౌండర్ చింతలపాటి శ్రీనివాసరాజు, హైదరాబాద్‌లోని జెన్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ అట్లూరి, మ్యూజిక్ గురు, ఇండియన్ ప్లేబాక్ సింగర్ కంపోజర్, లిటిల్ మ్యాజిసియన్స్ అకాడమీ ఫౌండర్ డాక్టర్ కొమండూరి రామాచారిలు గౌరవ డాక్టరేట్‌లు అందుకోనున్నారని వెల్లడించారు. ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ 3వ, పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్ మొదటి స్నాతకోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలోని ఆర్‌ఆర్ స్పోర్ట్స్ ఫౌండర్ గల్లా రాధా రాణికు గౌరవ డాక్టరేట్‌ను అందజేస్తామని పేర్కొన్నారు.ఆగస్టు 2, 3న జరిగే స్నాతకోత్సవ కార్యక్రమాల్లో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్, చాన్స్‌లర్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, అకడమిక్ కౌన్సిల్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, స్నాతకోత్సవ కన్వీనర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొంటారని పేర్కొన్నారు

# స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై అపోహలొద్దు- బిల్లుకు అదనంగా ఎటువంటి ఛార్జీలు ఉండవు

### వినియోగం, బిల్లు నియంత్రణ వినియోగ దారుల చేతుల్లోనే ఏపీఈపీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ - జి ప్రసాద్

పెందుర్తి లక్ష్యం ప్రతినిధి జూలై 24.విశాఖపట్నం :విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపుపై ఎటువంటి అపోహలు అవసరం లేదని, వీటి వల్ల వినియోగదారులపై ఎలాంటి అదనపు ఛార్జీల భారం ఉండదని ఏపీఈపీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ జి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ మేరకు స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ వినియోగదారుల సేవలలో పారదర్శకతను మరింత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్ డి ఎస్ ఎస్ పథకంలో భాగంగా అన్ని రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రారంభించిందని అందుకు అనుగుణంగా ప్రస్తుత మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లతో మార్చాలనే ప్రతిపాదనకు 2021 ఫిబ్రవరి లో ఏపీఈఆర్సీ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. ఏపీఈఆర్సీ రెగ్యులేషన్ 2021 ప్రకారం ప్రభుత్వ, వాణిజ్య కేటగిరీల వినియోగదారులకు వీటిని బిగిస్తున్నామని చెప్పారు. వీటితోపాటు ఎక్కువ విద్యుత్ వినియోగం కలిగిన (హై వేల్యూ) గృహ వినియోగదారులకు కూడా అమర్చుతున్నామని తెలిపారు. స్మార్ట్ మీటర్లను అమర్చే ముందు వాటి ప్రత్యేకతలు, ప్రయోజనాలపై విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు.

ఎలాంటి అదనపు ఛార్జీల ఉండవు



స్మార్ట్ మీటర్ ఏర్పాటు సమయంలో వినియోగదారులు వాటి ఖరీదుకానీ, ఛార్జీలు కానీ, మామూళ్లు కానీ చెల్లించవలసిన అవసరం లేదని ఎస్ ఈ తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ బిల్లుతో పాటు నెలవారీగా ఎటువంటి ఇన్స్టాల్ మెంట్లు వసూలు చేయమని స్పష్టం చేశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వల్ల వినియోగదారులపై విపరీత భారాలు పడతాయనే ఆందోళన అవసరం లేదన్నారు. స్మార్ట్ మీటర్లు పాత మీటర్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగాన్ని నమోదు చేయవని, వీటి కారణంగా బిల్లులు పెరిగే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు.

మరింత పారదర్శకత పెరుగుతుంది

పాత మీటర్లతో పోలిస్తే స్మార్ట్ మీటర్ల ద్వారా మరింత పారదర్శకత పెరుగుతుందని ఎస్ ఈ పేర్కొన్నారు. వినియోగదారులకు ప్రస్తుత విద్యుత్ వినియోగాన్ని పర్యవేక్షించడానికి, వినియోగాన్ని సరిపోల్చుకోవడానికి స్మార్ట్ మీటర్లు సహకరిస్తాయన్నారు. స్మార్ట్ మీటర్ కన్స్యూమర్ యాప్ ద్వారా 24%ఇ%7 కనెక్ట్ అయి ఉంటాయని, ఫలితంగా వినియోగదారులు తమ వినియోగాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని చెప్పారు. పైగా అధిక వినియోగాన్ని నియంత్రించుకొంటూ విద్యుత్ బిల్లులను తగ్గించుకొనేందుకు సహకరిస్తాయని అన్నారు. పవర్ ట్రిప్ అయిన సమయంలో త్వరితగతిన గుర్తించి తద్వారా విద్యుత్ సరఫరాను వేగంగా పునరుద్ధరించేందుకు వీలు కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగాన్ని మెరుగ్గా ప్లాన్ చేయడంలో వినియోగదారులకు సహాయపడటానికి సంబంధించిన వివిధ రకాల స్మార్ట్ వినియోగ అలెర్టను ఎప్పటికప్పుడు అందిస్తామన్నారు.

టారీఫ్ ప్రకారమే విద్యుత్ బిల్లులు

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) వారు నిర్ణయించిన టారీఫ్ ప్రకారమే విద్యుత్ బిల్లులు వసూలు చేస్తామని పేర్కొన్నారు. బిల్లు వివరాలను నేరుగా వినియోగదారుని మొబైల్ కు చేరవేస్తామని చెప్పారు. ఈ-బిల్ లో వినియోగదారులు వినియోగించిన యూనిట్లు, వాటికి చెల్లించవలసిన ఛార్జీలు మొదలైన వివరాలు సవివరంగా తెలియ చేస్తామన్నారు. విద్యుత్ వినియోగం, ఖర్చుపై పూర్తి నియంత్రణ వినియోగదారుల చేతుల్లో ఉండటం వలన విద్యుత్ వినియోగాన్ని మెరుగ్గా ప్లాన్ చేయడంలో స్మార్ట్ మీటర్లు వినియోగదారులకు సహాయకరిస్తాయన్నారు.

టోల్ ఫ్రీ నెంబర్ 1912

స్మార్ట్ మీటర్ ఏర్పాటుకు సంబంధించిన సందేహాల నివృత్తికోసం వినియోగ దారులు టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించవచ్చని ఎస్ ఈ జి ప్రసాద్ తెలిపారు.

# మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన పిల్లి కోటి

### శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఎస్సీ సెల్ నాయకులు,పార్టీ నాయకులు పిల్లి కోటికి టీడీపీలో లభించిన గౌరవం

చిలకలూరిపేట జూలై 24 (లక్ష్యం న్యూస్):తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ, టీడీపీలో కష్టపడే వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని పిల్లి కోటికి లభించిన ఈ అవకాశం నిరూపిస్తోందని అన్నారు. మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పదవి పొందడం బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన టీడీపీకి ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు.

పిల్లి కోటి కృషి, అంకితభావం



పిల్లి కోటి పట్టణంలో సీబీన్ ఆర్మీగా, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులుగా సోషల్ మీడియాలో తెలుగుదేశం పార్టీ కోసం ఎంతో కృషి చేసిన వ్యక్తి అని నాయకులు కొనియాడారు. టీడీపీలో అనేక ఒడిదుడుకులు ఎదురైనా, వాటిని అధిగమించి అందరి ఆశీస్సులు పొందుతూ ముందుకు సాగే యువ నాయకుడని ప్రశంసించారు. భవిష్యత్తులో పిల్లి కోటి ఉన్నత స్థాయి పదవులకు చేరుకోవాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.

మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు కృతజ్ఞతలు

పిల్లి కోటినిమార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా నియమించిన మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, వారి కుటుంబ సభ్యులు వారికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నమస్కారాలు తెలియజేస్తూ పిల్లికోటికి శుభాకాంక్షలు తెలియపరిచిన చిలకలూరిపేట టిడిపి ఎస్సీ సెల్ నాయకులు ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడండి. సిబ్బందికి ఆదేశాలు జారీ చేసిన - నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి.విశాఖపట్నం జులై 24: జీవీఎంసీ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ప్రభాకర్ లతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీ ఆస్తులు ఆక్రమణకు గురికాకుండా కాపాడవలసిన బాధ్యత పట్టణ ప్రణాళిక అధికారుల పై ఉందని తెలిపారు. జి వి ఎం సి పరిధిలో జోనల్ వారీగా ఎన్ని ఖాళీ స్థలాలు, పార్కులు ఉన్నాయని, వాటిలో ఆక్రమణకు గురైన స్థలాలు, కోర్టు కేసులు , తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని జోన్లలో కలిపి 48 కోర్టు కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కోర్టు కేసులు ఉన్న స్థలాల యొక్క డాక్యుమెంటేషన్ సరైన పద్ధతిలో కోర్టులో ప్రవేశ పెట్టడం ద్వారా ఆయా స్థలాలను మనం కాపాడుకోగలుగుతామని పేర్కొన్నారు. జీవీఎంసీ పరిధిలో ఉన్న ఖాళీ స్థలాల పరిరక్షణకు ఆయా జోనల్ అధికారులు బాధ్యత తీసుకొని పరిరక్షించాలన్నారు. ఫుట్ పాతులు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్నందున చాలావరకు రోడ్డు ప్రమాదాలు



జరుగుతున్నాయని ఫుట్ పాత్ ల ఆక్రమణలను వెంటనే తొలగించాలని మేయర్ ఆదేశించారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ ఆస్తుల పరిరక్షణకు పట్టణ ప్రణాళిక అధికారులు కృషి చేయాలని, ఖాళీ స్థలాలు, పార్కులు ఆక్రమణ జరగకుండా కాపాడాలని, కోర్టు కేసులో ఉన్న స్థలాల యొక్క వివరాల తోపాటు ఆక్రమణ జరిగిన ప్రాంతాల యొక్క ఫోటోలు మేయర్ తో కలిసి పరిశీలించడం జరిగిందని తెలిపారు.

ఫుట్ పాత్ ల ఆక్రమణ వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున ఫుట్పాతులు రోడ్లను ఆక్రమించే వ్యాపారాలు నిర్వహిస్తున్న వాటిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. రోడ్డు ప్రక్కన ప్రభుత్వ స్థలం ఆక్రమించి వ్యాపారాల నిర్వహిస్తున్న వారికి భారీ స్థాయిలో అపరాధ రుసుము వసూలు చేసి ఆయా దుకాణాలను తొలగించాలని, భవన నిర్మాణదారులు రోడ్డుపై నిర్మాణ సామాగ్రి అయిన రాళ్లు,ఇసుక, సిమ్మెంటు వంటివి వేసే వారి నుండి అపరాధ రుసుము వసూలు చేసి వెంటనే ఆ డెబ్రీస్ ను తొలగించాలని ఆదేశించారు. ఆక్రమణలపై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో చాలా ఫిర్యాదులు వస్తున్నందున ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. లే అవుట్ లలో జీవీఎంసీ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా పార్కులు, జిమ్ లు,ఆట స్థలాలు ,టెన్నిస్ కోర్టు లాంటివి ఏర్పాటు చేసి ఫీజులు వసూలు చేసే వాటిని గుర్తించి వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ లు మీనా కుమారి, ధనుంజయ రెడ్డి, డిసిపి లు హరిదాసు, రామ్మోహన్, ఏసీపీలు, టిపివోలు ఇతర పట్టణ ప్రణాళిక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ

### అమావాస్య సందర్భంగా అన్నప్రసాదాన్ని స్వీకరించిన 2 వేల 5 వందల మంది భక్తులు

### జోరు వానలోనూ కొనసాగిన ధార్మిక సేవ









మంగళగిరి జూలై 24(లక్ష్యం న్యూస్)అమావాస్యను పురస్కరించుకుని శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు నేతృత్వంలో మంగళగిరి శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం మెట్ల మార్గం వద్ద భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం గురువారం జరిగింది
మంగళగిరి పవిత్ర పుణ్య క్షేత్రంలోని దేవాలయాల దర్శనార్థం విచ్చేసిన సుమారు 2 వేల 500 మంది భక్తులు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని స్వీకరించారుఈ సందర్భంగా శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు మాట్లాడుతూ పరమశివుని ఆశీస్సులతో గత 2 సంవత్సరాలుగా నిర్విరామంగా ప్రతి నెలా వచ్చే అమావాస్య సందర్భంగా తమ ట్రస్ట్ ద్వారా 40 మంది దాతల సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే వేసవికాలంలో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడు నెలల పాటు చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రతిరోజు పాదచారులకు, ఆర్టీసీ బస్సులు, ఆటోల ప్రయాణికులకు చల్లటి మినరల్ వాటర్ ను ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు ప్రతి సోమవారం 1000 మందికి మజ్జిగ పంపిణీ కార్యక్రమాలను చేశామని అన్నారుఆధ్యాత్మిక భావంతో, ధార్మిక సేవలో భాగంగా ప్రతి నెల అమావాస్య నేపథ్యంలో వ్యయ ప్రయాసలను అధిగమిస్తూ ఏర్పాటు చేస్తున్న అన్న ప్రసాద వితరణ బృహత్తర కార్యక్రమానికి తమ ట్రస్ట్ సభ్యులు, దాతలు ఎంతో ప్రోత్సాహం అందిస్తున్నారని వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు, వాకర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పుప్పాల కోటేశ్వరరావు, ట్రస్టు సభ్యులు నంగళం ప్రసాద్, వడ్లమూడి వెంకయ్య చౌదరి, కర్నాటి శివసత్యనారాయణ, వేల్పూరి శంకర్రావు, కఠారి విష్ణుమూర్తి, దుంపల సోములు, ఖగ్గా శ్రీనివాసరావు, దామర్ల వీరస్వామి, దామర్ల మల్లి, పాపిశెట్టి నాగరాజు, దుంపల నరసింహరావు, రెడ్డి వీర రాఘవులు, ఊటుకూరి సత్యనారాయణ మూర్తి, రెడ్డి సుబ్బారావు, తుమ్మా వెంకటేశ్వర రావు, నల్లమోలు నాగరాజు, శ్రీహరిరావు, పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం, పంచల శివన్నారాయణ, అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, శ్రీనాథ్, కొండా శివమ్మ, వల్లంశెట్టి విజయ కుమార్, యమ్ సుజాత, బేతపూడి మధుబాబు, గండికోట రాజారావు, గండికోట అచ్చయ్య, నంధ్యాల గోపాలకృష్ణ, శివరాం బాబాజీ, అలూరి ఉమామహేశ్వరరావు,వేంకటేశ్వరరావు (టిఫిన్ బండి), పేరుబోయిన వేంకటేశ్వరరావు, సారికొండ సుబ్బరాజు, ఆది లక్ష్మి, మారం మల్లికార్జునరావు, ఊట్ల శ్రీనివాసరావు, కోదాడ శ్రీనివాసరావు, నాగేశ్వరరావు (స్వీట్ షాప్), వాసు (గోల్డ్), కగ్గా శివయ్య, తదితరులు పాల్గొన్నారు

## జీవీఎంసీ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడండి నగర మేయర్ ::పీలా శ్రీనివాసరావు



విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి జులై 24: జీవీఎంసీ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ప్రభాకర్ లతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీ ఆస్తులు ఆక్రమణకు గురికాకుండా కాపాడవలసిన బాధ్యత పట్టణ ప్రణాళిక అధికారుల పై ఉందని తెలిపారు. జి వి ఎం సి పరిధిలో జోనల్ వారీగా ఎన్ని ఖాళీ స్థలాలు, పార్కులు ఉన్నాయని, వాటిలో ఆక్రమణకు గురైన స్థలాలు, కోర్టు కేసులు , తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని జోన్లలో కలిపి 48 కోర్టు కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కోర్టు కేసులు ఉన్న స్థలాల యొక్క డాక్యుమెంటేషన్ సరైన పద్ధతిలో కోర్టులో ప్రవేశ పెట్టడం ద్వారా ఆయా స్థలాలను మనం కాపాడుకోగలుగుతామని పేర్కొన్నారు. జీవీఎంసీ పరిధిలో ఉన్న ఖాళీ స్థలాల పరిరక్షణకు ఆయా జోనల్ అధికారులు బాధ్యత తీసుకొని పరిరక్షించాలన్నారు. ఫుట్ పాతులు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్నందున చాలావరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఫుట్ పాత్ ల ఆక్రమణలను వెంటనే తొలగించాలని మేయర్ ఆదేశించారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ ఆస్తుల పరిరక్షణకు పట్టణ ప్రణాళిక అధికారులు కృషి చేయాలని, ఖాళీ స్థలాలు, పార్కులు ఆక్రమణ జరగకుండా కాపాడాలని, కోర్టు కేసులో ఉన్న స్థలాల యొక్క వివరాల తోపాటు ఆక్రమణ జరిగిన ప్రాంతాల యొక్క ఫోటోలు మేయర్ తో కలిసి పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఫుట్ పాత్ ల ఆక్రమణ వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున ఫుట్పాతులు రోడ్లను ఆక్రమించే వ్యాపారాలు నిర్వహిస్తున్న వాటిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. రోడ్డు ప్రక్కన ప్రభుత్వ స్థలం ఆక్రమించి వ్యాపారాల నిర్వహిస్తున్న వారికి భారీ స్థాయిలో అపరాధ రుసుము వసూలు చేసి ఆయా దుకాణాలను తొలగించాలని, భవన నిర్మాణదారులు రోడ్డుపై నిర్మాణ సామాగ్రి అయిన రాళ్లు,ఇసుక, సిమ్మెంటు వంటివి వేసేవారి నుండి అపరాధ రుసుము వసూలు చేసి వెంటనే ఆ డెబ్రీస్ ను తొలగించాలని ఆదేశించారు. ఆక్రమణలపై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో చాలా ఫిర్యాదులు వస్తున్నందున ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి చారించి వాటిని నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. లే అవుట్ లలో జీవీఎంసీ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా పార్కులు, జిమ్ లు,ఆట స్థలాలు ,టెన్నిస్ కోర్టు లాంటివి ఏర్పాటు చేసి ఫీజులు వసూలు చేసే వాటిని గుర్తించి వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ లు మీనా కుమారి, ధనుంజయ రెడ్డి, డిసిపి లు హరిదాసు, రామ్మోహన్, ఏసీపీలు, టిపివోలు ఇతర పట్టణ ప్రణాళిక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రయ్యపేట కిడ్నీ బాధితులను ఆదుకుంటాం భీమిలి ఎమ్మెల్యే గంటా హామీ

### గ్రామంలో ఆర్వో ప్లాంట్ పెట్టడానికి ముందుకు వచ్చిన కంచర్ల రాంప్రసాద్



భీమిలి నియోజవర్గం పద్మనాభం, లక్ష్యం ప్రతినిధి జులై 24: రెడ్డిపల్లి పంచాయతీ భద్రయ్యపేట గ్రామంలోని కిడ్నీ బాధితులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. గురువారం ఎంపీపీ స్కూల్ వద్ద కిడ్నీ బాధితులతో పాటు గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారు ఎప్పటి నుంచి అనారోగ్యం బారిన పడ్డారు, ఆహారపు అలవాట్లు, తాగు నీటి నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారిలో ఒక వ్యక్తికే సీరం క్రియాటినైన్ 4 కు మించి ఉందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు చెప్పారు. గ్రామస్తులు తాగుతున్న నీరు నాణ్యత ప్రమాణాల స్థాయికి తగ్గట్టుగానే ఉందని.. అయినా నీటి నమూనాలను పరీక్షల నిమిత్తం రాజమండ్రి ల్యాబ్ కు పంపామని గ్రామీణ మంచినీటి సరఫరా అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. భద్రయ్యపేట ప్రజలు కిడ్నీ సమస్యతో బాధ పడుతున్న నేపథ్యంలో వారికి రక్షిత మంచినీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్నేహితుడు కంచర్ల రాంప్రసాద్ ముందుకు వచ్చారు. రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది స్థానికంగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి అవసరమైన మందులు, వైద్య సాయం అందించారు. ప్రజలకు నడుం నొప్పి.. కాళ్ల నొప్పులు.. నీరసం వంటి లక్షణాలు ఉంటే రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లకు సమాచారమివ్వాలని ఎమ్మెల్యే గంటా సూచించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్లు కోరారు. నాణ్యమైన వైద్యంతో పాటు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కిడ్నీ బాధితులు కోరారు. స్థానిక నాయకులు కె.దామోదరరావు, కోరాడ రమణ, కాళ్ల నగేష్ కుమార్, తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, కె.లక్ష్మీ, మొకర అప్పలనాయుడు, కాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ఆరోగ్య అవగాహన సదస్సు



జిన్నారం జులై 24 ( లక్ష్యం ప్రతినిధి)గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తాయి. వున్నందన్ గడ్డ పోతారం మునిసిపాలిటీలో. వైద్య సిబ్బంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జన్నారం) మరియు గదతారం మునిసిపల్ సిబ్బంది, మునిసిపాలిటీ సిబ్బంది సహకారంతో, సమస్యను పరిష్కరించడానికి మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లు మరియు లార్వా సర్వేలను నిర్వహించారు. 2098 కుటుంబాలకు దోమల నివారణ కోసం ఆరోగ్య విద్యను అందించారు. 2) దోమలను నివారించడానికి దోమల వికర్షకాన్ని కూడా ఉపయోగించారు.
మరియు, మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ కార్యాలయాలలో జననేంద్రియ వ్యాధులపై ఆరోగ్య సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో, 2 తిగా హె. వైశాధికారి శ్రీముతోడ, కోమల్ గారు ఫైలేరియా వ్యాధి గురించి మరియు ! %వీణూ% (మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేటెడ్ ఆగస్టు 17) గురించి తెలియజేశారు మరియు అజ్ఞా ప్రజలకు మరియు అన్ని మాత్రలను తెలియజేయడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్నారు
తెలుసుకోవడానికి ఉపయోగించబడింది. మా ప్రోగ్రామ్ నిర్వహణ. డాక్టర్ గౌడ్ 908 గురించితెలుసుకోవాలనుకున్నారు. మరియు. మలేరియా వల్ల వ్యాపించే వ్యాధులు, మలేరియా వ్యాప్తి, ఆరోగ్య విద్య ద్వారా ప్రజలు తీసుకునే నివారణ మరియు నియంత్రణ చర్యల గురించి జిల్లా వైద్య ఆరోగ్య లైన్ తెలియజేసింది.తరువాత, డాక్టర్ వెంకట్రామయ్య మున్సిపల్ కమిషనర్. కాలానుగుణ పాదాల పట్ల ప్రతి కుటుంబం.
సభ్యులు అవగాహన కలిగి ఉన్నారు. వారు పరిస్థితి గురించి తెలుసుకుని వారి కుటుంబాలను రక్షించుకోవాలని వారు అన్నారు.ఈ అవగాహనను సదాసుల్ వైపా సిబ్బంది మరియు ముస్సంత అందించారు. పూజలకు హాజరయ్యారు.

### రైతులపాలిట అపర భగీరదుడు సర్ ఆర్థర్ కాటన్

### సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు “ఆళ్ళ”

### విజయవాడలో సర్ ఆర్థర్ కాటన్ 126వ వర్ధంతి సందర్భంగా ఘనంగా

### నివాళులు అర్పించిన సాగునీటి సంఘాల రాష్ట్ర నేతలు




విజయవాడ, జులై 24 (లక్ష్యం ప్రతినిధి) : గోదావరి, కృష్ణా డెల్టాల రూపశిల్పి సర్ ఆర్థర్ కాటన్ రైతులపాలిట అపర భగీరధుడని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. ఈరోజు ఉదయం సర్ ఆర్థర్ కాటన్ 126వ వర్ధంతి సందర్భంగా విజయవాడ జలవనరుల శాఖ ఆవరణలో ఉన్న కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ కఠారి కోటేశ్వరరావు తదితరులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ 1852లో కాటన్ ధవళేశ్వరం వద్ద గోదావరి నదిపై ఆనకట్టను నిర్మించి ఆ ప్రాంత ప్రజల హృదయాల్లో అపర భగీరదుడుగా మిక్కిలి ఘనకీర్తిని సంపాదించుకున్నారని, దేశ చరిత్రలో తొలిసారిగా కృష్ణా, గోదావరి డెల్టాల వ్యవస్థను కాలువల ద్వారా ఆయకట్టు, డ్రైనేజి పద్ధతిలో నిర్మించి మార్గదర్శకులైనారని అన్నారు. 1840 లోనే కృష్ణానదిపై ఆనకట్ట ప్రతిపాదనలను బ్రిటీష్ ప్రభుత్వానికి పంపించి సిఫారసు చేయటమే కాకుండా ధవళేశ్వరం బ్యారేజ్ పూర్తయిన తరువాత కృష్ణానదిపై ఆనకట్టను నిర్మించారన్నారు. అందుకే గోదావరి కృష్ణా డెల్టా ప్రాంత ప్రజలు దేవాలయాలకు వెళ్ళినపుడు మొదటిగా అన్నం పెట్టినవాడే దేవుడిగా భావించి కాటన్ మహాశయుని స్మరించుకోవటం జరుగుతుందన్నారు. నదుల అనుసంధానం ద్వారానే వరదలను అరికట్టి కొరత ఉన్న నదీపరివాహక ప్రాంత ఆయకట్టు రైతులకు సాగునీరు ఇవ్వవచ్చు అనే సర్ ఆర్థర్ కాటన్ ఇచ్చిన పిలుపును స్ఫూర్తిగా తీసుకుని 2015లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృష్ణా గోదావరి నదులను పట్టిసీమ ద్వారా అనుసంధానం చేసి 2015-2019 వరకు 268 టి.ఎం.సి.లు గోదావరి జలాలను కృష్ణా డెల్టాలోని ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని 13 లక్షల ఎకరాల్లో వరిపంటకు సాగునీరు, చేపల చెరువులు, రొయ్యల చెరువులకు నీరు ఇవ్వటం వల్ల రైతులకు 50వేల కోట్లు ఆదాయం రావటమే కాకుండా భారతదేశ జి.డి.పి.లో కృష్ణాజిల్లా 2వ స్థానంలో నిలిచిందన్నారు. కాటన్ మహాశయుని స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారి సంకల్పం మేరకు పోలవరం-బనకచర్ల అనుసంధాన పథకం త్వరగా పూర్తయి రాయలసీమ కరువు ప్రాంతానికి గోదావరి జలాలు అందాలని ఆశాభావం వ్యక్తంచేశారు.

### జాయింట్ ఎల్.పి.ఎం వన్ టైం ఫీజు మినహాయింపు గడువు పొడిగింపు



అనకాపల్లి లక్ష్యం ప్రతినిధి జూలై 24.అనకాపల్లి :జాయింట్ ఎల్.పి.ఎం ( ల్యాండ్ పార్సిల్ మ్యాప్) సబ్ డివిజన్ కొరకు ఆన్లైన్‌లో (మీ సేవ/ గ్రామ, వార్డు సచివాలయం) ద్వారా దరఖాస్తు చేసిన అభ్యర్థులకు, గతంలో అమలులో ఉన్న వన్ టైం ఫీజు మినహాయింపు గడువు మరొక ఆరు నెలలు, అంటే తేది 31.12.2025 వరకు పొడిగించబడిందని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ (లాండ్స్-%×ం%) శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వారు %+.ా. ౯. చీశీ%.755, తేది 23.07.2025 ద్వారా ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. కావున, ఈ వన్ టైం ఫీజు మినహాయింపు ప్రయోజనాన్ని పొందేందుకు జిల్లాలో అర్హులైన దరఖాస్తుదారులు నిర్ణీత గడువులోగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

### జాయింట్ ఎల్.పి.ఎం వన్ టైం ఫీజు మినహాయింపు గడువు పొడిగింపు



అనకాపల్లి లక్ష్యం ప్రతినిధి జూలై 24.అనకాపల్లి :జాయింట్ ఎల్.పి.ఎం ( ల్యాండ్ పార్సిల్ మ్యాప్) సబ్ డివిజన్ కొరకు ఆన్లైన్‌లో (మీ సేవ/ గ్రామ, వార్డు సచివాలయం) ద్వారా దరఖాస్తు చేసిన అభ్యర్థులకు, గతంలో అమలులో ఉన్న వన్ టైం ఫీజు మినహాయింపు గడువు మరొక ఆరు నెలలు, అంటే తేది 31.12.2025 వరకు పొడిగించబడిందని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ (లాండ్స్-%×ం%) శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వారు %+.ా. ౯. చీశీ%.755, తేది 23.07.2025 ద్వారా ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. కావున, ఈ వన్ టైం ఫీజు మినహాయింపు ప్రయోజనాన్ని పొందేందుకు జిల్లాలో అర్హులైన దరఖాస్తుదారులు నిర్ణీత గడువులోగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం



సత్తెనపల్లి, జూలై 24(లక్ష్యం న్యూస్): ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థినికి పై చదువుల కోసం పెద్ద మనసుతో ఆర్థిక సహాయం అందించిన పెద్దలు తేళ్ళ వెంకటేశ్వరరావు అభినందనీయులని ప్రముఖ యోగా గురువు, ఉపాధ్యాయులు రమేష్ అన్నారు. సత్తెనపల్లి రూరల్ మండలం వెన్నాదేవి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసుకున్న పేద విద్యార్థిని కొసనా దేవిశ్రీ సాహితి 565 మార్కులతో పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. దేవిశ్రీ సాహితి యొక్క తండ్రి కొసనా వెంకటేశ్వరరావు కొన్ని సంవత్సరాల క్రితం ఒక ప్రమాదంలో మరణించగా.. తల్లి లక్ష్మీసాయి తన ఇద్దరు ఆడపిల్లలను రెక్కల కష్టంతో సంరక్షించుకుంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తూ ఉంది. ఉన్నత చదువులకు అవసరమైన ఆర్థిక పరిపుష్టి లేనందున బాగా చదివే పిల్లలను కూడా చదువు మాన్పించే పరిస్థితి వచ్చింది. స్థానిక పెద్దలు మాదంశెట్టి వేదాద్రి ద్వారా పరిస్థితిని తెలుసుకున్న సత్తెనపల్లి పట్టణానికి చెందిన పెద్దలు తేళ్ల వెంకటేశ్వరరావు పట్టణంలోని శిశుమందిర్ లో నిర్వహిస్తున్న యోగా శిక్షణ శిబిరం నందు ప్రముఖ యోగా గురువు రమేష్ ద్వారా ఆ అమ్మాయికి %=ం%.25000/- (అక్షరాల 25 వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..... ఆ అమ్మాయి తన మార్కుల శాతాన్ని తగ్గకుండా సంతృప్తికరంగా తన చదువు కొనసాగించినట్లయితే రానున్న కాలంలో కూడా తగు ఆర్థిక సహాయం అందించగలనని హామీ ఇచ్చారు.

## విపత్తులకు ధీటుగా ఎదురుకోవడానికి పౌరులు సిద్ధం ఉండాలన్న జీవీఎంసీ కమిషనర్:: కేతన్ గార్గ్



విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి జూలై 24: విపత్తుల పట్ల నగర ప్రజలు జాగ్రత్తలు వహించాలని, విపత్తులకు దీటుగా పౌరులు సిద్ధంగా ఉండాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం ఆయన 3వ జోన్ పరిధిలోని ద్వారకా నగర్ లో జీవీఎంసీ, విపత్తు నిర్వహణ ఆర్థిక నిధులతో సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా నిర్వహించిన సివిల్ డిఫెన్స్ వాలంటీర్స్ బేసిక్ ట్రైనింగ్ ప్రోగ్రాం నకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల తరచుగా ఏదో విధమైన విపత్తులు జరుగుతున్నాయని వాటిని ధీటుగా ప్రతిస్పందించి ఎదుర్కొనేందుకు పౌరులు సిద్ధంగా ఉండే విధంగా ఈ సివిల్ డిఫెన్స్ వాలంటీర్స్ బేసిక్ ట్రైనింగ్ ప్రోగ్రాం శిక్షణలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్ శిక్షణా శిబిరం ద్వారా 70 మంది వాలంటీర్లకు 20 రోజులు పాటు సెర్చ్%డ% రెస్క్యూ ఆపరేషన్లు, ప్రథమ చికిత్స ,అగ్నిమాపక చర్య, వార్డెన్ సర్వీసెస్ కమ్యూనికేషన్ మొదలైనవి విపత్తుల సమయములో ఏ విధంగా స్పందించాలనే కార్యకలాపాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అత్యవసర సమయాలలో స్పందించి ప్రజలను సురక్షితంగా కాపాడడంతోపాటు ప్రభుత్వ అధికారులకు కావలసిన విధంగా సహకారాన్ని అందించడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన యువత , నేవీ సిబ్బంది ఈ శిబిరంలో శిక్షణ పొందారని తెలిపారు.

ఈ సివిల్ డిఫెన్స్ వాలంటీర్లు కోవిడ్ 19, ఎల్.జి పాలిమర్స్ ఆపరేషన్, సింధూర్ యొక్క బ్లాక్ అవుట్ మరియు విమాన విపత్తులకు సంబంధించి మాకు డ్రిల్ ను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు డిప్యూటీ సివిల్ డిఫెన్స్ కంట్రోలర్ మధుసూదన్ రావు, రిటైర్డ్ డిఎం ఓహెచ్ రామారావు, ఏ డి ఎఫ్ ఓ వరప్రసాద్, పోలీస్ శాఖ అధికారులు , జీవీఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటన

**-రూ.2 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం**

**-అభివృద్ధే ధ్యేయంగా "సుపరిపాలనలో తొలి అడుగు"**

**-మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**





మాచర్ల: జూలై 24 గురువారం ( లక్ష్యం న్యూస్ )ఏపీ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి శుక్రవారం మాచర్ల నియోజకవర్గంలో పర్యటిస్తారని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ముందుగా కారంపూడి మండలం కేంద్రంలో ఎస్సీకాలనీలో రూ. 15 లక్షలతో నిర్మిచనున్న మాల కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేసి.., అదే కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం ఒప్పిచర్ల గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న బిసి వడియరాజులకు సంబంధించిన కమ్యూనిటీ హాల్, రూ. 20 లక్షల తో నిర్మించనున్న ముస్లిం కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేస్తారన్నారు. ఆ తరువాత మాచర్ల పట్టణంలోని సొసైటీ కాలనీలో రూ. 56 లక్షల, 33 వేలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభించిన అనంతరం అదే కాలానీలో రూ. 23 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డుకు శంకుస్థాపన చేస్తారని వివరించారు. చివరగా.., నాబార్డు సహకారంతో రూ. కోటి, 30 లక్షలతో రచ్చుమల్లపాడు గ్రామానికి పోవు నూతన రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని వెల్లడించారు. కావున ఈ కార్యక్రమానికి మాచర్ల నియోజకవర్గంలోని కూటమి పార్టీల శ్రేణులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద తరలివచ్చి.., కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు.

## పార్టీ అండగా ఉంటుంది..ధైర్యంగా ఉండండి

**-టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్**



రెంటచింతల: జూలై 24 గురువారం (లక్ష్యం న్యూస్) కష్టాల్లో ఉన్న ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు, టీడీపీ యువ నాయకులు గౌతమ్ రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం మండల పరిధిలోని మంచికల్లు గ్రామంలో టీడీపీ కార్యకర్త నరసింహారావు విద్యుత్ ఘాతంతో మృత్యువాత పడిన సంగతి తెలుసుకుని, ఆ కుటుంబాన్ని పరామర్శించారు. నరసింహారావు పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఖర్చుల నిమిత్తం రూ. 20 వేల ఆర్థిక సాయం అందించి బాసటగా నిలిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోగుల పుల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు యరపతినేని మట్టయ్య, గోగుల వెంకట్రామిరెడ్డి, శిలంనేని శివ తదితరులు పాల్గొన్నారు.

# 20కిలోల గంజాయితో 8మంది నిందితులు అరెస్టు

**ఒడిస్సాలో కొనుగోలు చేసి ఉత్తర ప్రదేశ్, ఢిల్లీకి తరలించే క్రమంలో భోగాపురం పోలీసులకు పట్టుబడిన 8మంది నిందితులు**

**నిందితుల వద్ద నుండి 120 కిలోల గంజాయి, మూడు కార్లను, 9 సెల్ ఫోన్లును స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపిన జిల్లా ఎస్పీ**

**పరారైన మరో నిందితుడిని అరెస్టు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లుగా తెలిపిన జిల్లా ఎస్పీ**

**::వకుల్ జిందల్, ఐపీఎస్**









విజయనగరం, లక్ష్యం ప్రతినిధి జూలై 24::విజయనగరం జిల్లా భోగాపురం మండలం రాజాపులోవ వద్ద భోగాపురం పోలీసులు, ఈగల్ పోలీసులకు వచ్చిన ఖచ్చితమైన సమాచారం మేరకు విజయనగరం నుండి మూడు కార్లలో వస్తున్న 8మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 47 ప్యాకెట్లలోగల 120కిలోల గంజాయిని, తొమ్మిది సెల్ ఫోన్లును సీజ్ చేసినట్లుగా జూలై 24న జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – జూలై 24న భోగాపురం పోలీసులకు వచ్చిన

ఖచ్చితమైన సమాచారంతో రాజాపులోవ జంక్షను వద్ద వాహన తనిఖీలు చేపట్టగా, విజయనగరం నుండి మూడు కార్లలో

వస్తున్న ఎనిమిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 47 ప్యాకెట్లులోగల 120కిలోల గంజాయి,

9 సెల్ ఫోన్లు, ఒడి 05 హెచ్ 8352 నంబరుగల ఆల్టో కారు, ఓఆర్ 15ఎం 7782 నంబరు గల సాంత్రో కారు, యుపి 24 బిఎల్ 0902 నంబరు గల షిఫ్ట్ కారును సీజ్ చేసామన్నారు. పట్టుబడిన నిందితుల్లో (ఎ-1) ఒడిస్సా రాష్ట్రం కోరాపుట్ జిల్లా లంతాపూర్ బ్లాక్ బల్లేల్ గ్రామానికి చెందిన కొర్రా కిరణ్ (21 సం.లు) (ఎ-2) ఒడిస్సా రాష్ట్రం కోరాపుట్ జిల్లా లంతాపూర్ బ్లాక్ బల్లేల్ గ్రామానికి చెందిన మనోజ్ బిసాయ్ (20 సం.లు) (ఎ-3) ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం హాపూర్ జిల్లా లక్ష్మణపుర గ్రామానికి చెందిన బిజేంద్ర (46 సం.లు) (ఎ-4) ఢిల్లీకి చెందిన పాత సీంపూర్

ప్రాంతానికి చెందిన పాజిల్ (30 సం.లు) (ఎ-5) ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం బుదాన్ జిల్లా సక్రి జంగిల్ గ్రామానికి చెందిన ముఖ్తర్ అహ్మద్ (43 సం.లు) (ఎ-6) ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం బుదాన్ జిల్లా అహిర్వారా గ్రామానికి చెందిన రామ్మోహన్

(21 సం.లు) (ఎ-7) ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం కాశగాని జిల్లా కుల్లి గ్రామానికి చెందిన సోను (34 సం.లు) (ఎ-8) ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కాశగాని జిల్లా కుల్లి గ్రామానికి చెందిన శిల్పి (30 సం.లు)గా విచారణలో గుర్తించామన్నారు. నిందితులు గంజాయిని ఉత్తర ప్రదేశ్, ఢిల్లీలకు రవాణ చేయాలనే ఉద్ధేశ్యంతో ఒడిస్సా రాష్ట్రంకు చెందిన గంజాయి వ్యాపారులతో

సంబధాలున్నాయన్నారు. (ఎ-9) అజిత దడక అలియాస్ ఒజి అలియాస్ మహేష్ దడక అనే నిందితుడు పరారయ్యారని, అతడిని త్వరలో పట్టుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన నిందితులకు

ఒడిస్సాలో గంజాయి వ్యాపారులతో ఉన్న పరిచయాలతో గంజాయిని ఒడిస్సాలో కొనుగోలు చేసి, ట్రెయిన్, కార్లలో ఢిల్లీ,

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు తరలించేందుకు ప్రణాళిక రూపొందించుకున్నట్లుగా తెలిపారు. ఈ క్రమంలో గంజాయిని కార్లలో విజయనగరం మీదుగా విశాఖపట్నం తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, వీరిపై ఫైనాన్సియల్ ఇన్విస్టిగేషను, పిట్ ఎన్.డి.పి.ఎస్. చట్టం ప్రకారం దర్యాప్తు చేస్తామని, పిడి యాక్టు కూడా ప్రయోగిస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

ఈ కేసులో నిందితులను అరెస్టు చేసి, గంజాయిని సీజ్ చేయుటలో క్రియాశీలకంగా పని చేసిన భోగాపురం సీఐ కే.దుర్గా ప్రసాద్, ఈగల్ సిఐ డా. టెంక కళ్యాణి, ఎస్ఐ పి.పాపారావు,ఇతర పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేసారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, భోగాపురం సిఐ కే.దుర్గా ప్రసాద్, ఈగల్ సిఐ టి.కళ్యాణీ, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు!

**-టాప్-20 జ్యుయలరీ సంస్థల యూనిట్లు స్థాపించేలా చర్యలు**

**-ప్రతిఏటా 4వేలమందికి శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ**

**-అధికారులతో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ సమీక్ష**



మంగళగిరి జూలై 24(లక్ష్యం న్యూస్)అమరావతి:దేశంలో అత్యుత్తమ మోడల్ లో మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు ఏర్పాటుపై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... మంగళగిరిలో ఏర్పాటు చేయబోతున్న జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కుతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారంతో కామన్ ఫెసిలిటీ సెంటర్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందులో ఆభరణాల తయారీలో ప్రపంచస్థాయి శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దేశంలో టాప్ 20 ఆభరణాల తయారీసంస్థలు మంగళగిరి పార్కులో తయారీ యూనిట్లు, రిటైల్ షాపులు స్థాపించేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఉడిపిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ జెమ్స్ అండ్ జ్యుయలరీ (ఐఐజిజె) పనితీరును అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. దీనిపై స్కిల్ డెవలప్ మెంట్ సిఇఓ గణేష్ కుమార్ స్పందిస్తూ త్వరలో ఏర్పాటుచేసే కామన్ ఫెసిలిటీ సెంటర్ మరియు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా ప్రతిఏటా 4వేలమందికి అధునాతన ఆభరణాల తయారీలో శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పార్కులో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సిఓఇ), కామన్ ఫెసిలిటీ సెంటర్ (సిఎఫ్ సి), ఇండస్ట్రియల్ జోన్, కమర్షియల్ %డ% రిటైల్ జోన్, మ్యానుఫాక్చరింగ్ జోన్, రెసిడెన్షియల్ జోన్, ఇన్ ఫ్రా జోన్ అంతర్భాగాలు ఉంటాయని తెలిపారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... మంగళగిరిలో యువతకు నైపుణ్యశిక్షణ అందించే మోడల్ కెరీర్ సెంటర్ (ఎంసిసి)ను కూడా త్వరితగతిన ఏర్పాటు చెయ్యాలని అన్నారు. ఎంసిసి ద్వారా కెరీర్ కోచింగ్, జాబ్ మ్యాచింగ్, స్కిల్ అప్ గ్రేడేషన్, ఎంప్లాయర్ ఎంగేజ్ మెంట్ చేపట్టాలని అన్నారు. మంగళగిరిలో ఇప్పటివరకు చేపట్టిన 3 జాబ్ ఫెయిర్లకు 1170మంది యువకులు హాజరుకాగా, 453మందికి ఉద్యోగాలు లభించాయని అధికారులు తెలిపారు. దీనిపై లోకేష్ స్పందిస్తూ... ఇకపై ప్రతినెలా జాబ్ ఫెయిర్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, యువతకు నూరుశాతం ఉద్యాగాలు కల్పించే లక్ష్యంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ సిఇఓ గణేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ కె.రఘు, అసోసియేట్ డైరక్టర్ పురుషోత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా సాగుతున్న కూటమి ప్రభుత్వం..

**శాసనసభ్యులు కన్నా**



సత్తెనపల్లి,జూలై 24(లక్ష్యం న్యూస్): సత్తెనపల్లి పట్టణం 3వ వార్డు నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ..అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని తెలిపారు..కార్యక్రమం లో భాగంగా పదహారు లక్షల నలభై వేల రూపాయలతో ఆధునికీకరణ చేసిన వాకింగ్ ట్రాక్ ను ప్రారంభించారు. 3వార్డునందు 12.3 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించబోతున్న సిసి రోడ్లు మరియు అంతర్గత డ్రైనేజీలకు శంకుస్థాపన చేశారు. ఇంటింటికి వెళ్లి ప్రజలతో నేరుగా చర్చించి పథకాల గురించి కన్నా తెలుసుకున్నారు. అర్హులకు పథకాలు అందుతున్నాయా లేదా అనే దానిపై అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు..సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలు ప్రజలకు శాసన సభ్యులు కన్నా స్వయంగా వివరించారు.ప్రతి ఇంటిలో సమస్యలు తెలుసుకొని,వాటిని మై టిడిపి యాప్‌లో స్వయంగా నమోదు చేసిన , వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ సూచించారు. రానున్న నాలుగు సంవత్సరాల్లో మరింత నిధులు తీసుకువచ్చి సత్తెనపల్లి అభివృద్ధి పథంలో నిలపడమే లక్ష్యంగా పని చేస్తామని శాసన సభ్యులు కన్నా తెలియజేశారు..గత ప్రభుత్వంలో అమ్మ ఒడి అందరికీ ఇస్తామని చెప్పి మోసం చేసి ఒకరికే పరిమితం చేశారని కన్నా గుర్తుజేశారు..కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని తెలియజేశారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా తల్లికి వందనం, దీపం పథకం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, యువతకు ఉద్యోగాలు హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తెలిపారు.రానున్న రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ పథకాన్ని త్వరలోనే కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ,మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఎక్సైజ్ సిబ్బంది బదిలీలు

**ఎక్సైజ్ శాఖ కమీషనర్ నిశాంత్ కుమార్ ఆదేశాలు**



అమరావతి, జూలై 24 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన రెండు ఎక్సైజ్ స్టేషన్లలోని సిబ్బందిని సమూలంగా మార్చుతూ ఎక్సైజ్ శాఖ కమీషనర్ నిశాంత్ కుమార్ ఆదేశాలు జారీచేశారు. తూర్పు గోదావరి జిల్లాలోని రెండు ముఖ్య ఎక్సైజ్ స్టేషన్లలో సిబ్బంది పనితీరుపై పలు మార్లు ఉన్నతాధికారులు హెచ్చరించినప్పటికీ వారిలో ఎటువంటి మార్పు లేకపోవటంతో గురువారం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేశారు. నవోదయం 2.0 కార్యాచరణను మరింత బలోపేతం చేయటం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమీషనర్ స్పష్టం చేసారు. రాజమహేంద్రవరం నార్త్ , సౌత్ స్టేషన్లలో గత సమీక్షలలో వారి పనితీరు సక్రమంగా లేకపోవడం, రెండు అవకాశాలు ఇచ్చినప్పటికీ అవసరమైన మార్పు చూపకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఇచ్చిన సూచనలు, ఫాలో అప్ సమీక్షల తరువాత కూడా అధికారుల సూచనల మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ రెండు స్టేషన్లలో ఉన్న మొత్తం సిబ్బందిని ఇతర యూనిట్లకు బదిలీ చేసి, పూర్తిగా కొత్త సిబ్బందిని నియమించారు. ఈ మార్పులు మెరుగైన ఫలితాల సాధన దిశగా తీసుకున్న చర్యలుగా అధికారులు తెలిపారు. ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది కి పనితీరు ఆధారంగా చర్యలు తప్పవన్న సంకేతాన్ని ఈ నిర్ణయం స్పష్ట పరుస్తుండగా, అవసరమైతే మిగిలిన చోట్ల కూడా ఇలాంటి చర్యలు తీసుకోవడానికి శాఖ సిద్ధంగా ఉందన్న సంకేతాలు ఇచ్చినట్లయ్యింది.

# బీసీ హాస్టళ్లలో క్రీడలకు ప్రోత్సాహం

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

అమరావతి, జూలై 24 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : క్రీడల్లో బీసీ హాస్టళ్ల విద్యార్థులు రాణించేలా ప్రణాళికలు రూపొందించామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. హాస్టళ్లలో క్రీడా వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యట ఇస్తున్నామన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను శాప్ చైర్మన్ రవినాయుడు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ హాస్టళ్లలో క్రీడా వసతుల కల్పనపై ఇరువురు చర్చించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. తల్లిదండ్రులకు, ఇంటికి దూరంగా ఉండే విద్యార్థులకు క్రీడలు ఎంతో ఉపశమనం కలిగిస్తూ మానసిక ఒత్తిడిని దూరం చేస్తాయన్నారు. అదే సమయంలో క్రీడల్లో సత్తా చాటే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో, బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లో క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఇప్పటికే స్పోర్ట్స్ కిట్లు విరివిగా అందజేస్తూ, మండల, జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎందరో విద్యార్థులు పలు క్రీడల్లో సత్తా చాటుతున్నారన్నారు. టెన్త్, ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ, క్రీడల్లోనూ రాణిస్తున్నారన్నారు. బీసీ హాస్టళ్ల విద్యార్థులకు శాప్ కూడా సహకారమందిస్తే, దేశం గర్వించే క్రీడాకారులను అందించే అవకాశం కలుగుతుందన్నారు. ఇండోర్, అవుట్ డోర్ స్పోర్ట్స్ కిట్లు అందజేయాలన్నారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ, క్రీడల్లో రాణించే బీసీ హాస్టల్ విద్యార్థులకు శాప్ తరపున అండగా నిలుస్తామన్నారు. బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లల్లో క్రీడల అభివృద్ధికి తమవంతు సాయమందిస్తామన్నారు. అంతకుముందు మంత్రి సవితను శాప్ చైర్మన్ రవినాయుడు దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, ఎంజేపీ స్కూల్స్ కార్యదర్శి మాధవీలత తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ అండగా ఉంటుంది..ధైర్యంగా ఉండండి

### -టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్



రెంటచింతల: జూలై 24 గురువారం (లక్ష్యం న్యూస్) కష్టాల్లో ఉన్న ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు, టీడీపీ యువ నాయకులు గౌతమ్ రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం మండల పరిధిలోని మంచికల్లు గ్రామంలో టీడీపీ కార్యకర్త నరసింహారావు విద్యుత్ ఘాతంతో మృత్యువాత పడిన సంగతి తెలుసుకుని, ఆ కుటుంబాన్ని పరామర్శించారు. నరసింహారావు పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఖర్చుల నిమిత్తం రూ. 20 వేల ఆర్థిక సాయం అందించి బాసటగా నిలిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోగుల పుల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు యరపతినేని మట్టయ్య, గోగుల వెంకట్రామిరెడ్డి, శిలంనేని శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత కు జనసురక్ష పథకం..

బాపట్ల జూలై 24 (లక్ష్యం న్యూస్)ఖాతాదారులు గా ఉన్న వారికి,నూతనం గా చేరే వారికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జనసురక్ష పథకం మీకు మీ కుటుంబానికి ఆర్థిక పరమైన భద్రత ఇస్తుంది అని %ాణవీ% శివ కృష్ణ అన్నరు.బాపట్ల మండలం,బేతపూడి గ్రామం లో యూనియన్ బ్యాంక్ వారి ఆద్వర్యం లో వెదుళ్లపల్లి బ్యాంక్ మేనేజర్ విజయ్ సందీప్ కుమార్ ఆధ్వర్యం లో జనసురక్ష క్యాంపిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ డి ఎమ్ శివ కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జనసురక్ష పథకం లో 18 నుండి 70 సంవత్సరాల వయసు వారికి పి ఎమ్ ఎస్ బి వై అనే పథకం రూ 20 కె ప్రమాద బీమా అందిస్తున్నారు అని,18 నుండి 50 సంవత్సరాల వయసు వారికి పి ఎమ్ జె జె బి వై అనే పథకం రూ 436 కు సహజ మరణం బీమా అందిస్తుంది అన్నారు. బ్యాంక్ లో ఖాతా లేని ప్రతి ఒక్కరూ జన్ ధన్ ఖాతా ఏర్పర్చు కోవాలన్నారు.అదే విధం గా 18 నుండి 40 సంవత్సరాల వయసు వారికి అటల్ పెన్షన్ యోజన పథకం ఉంది అని ఈ పథకం లో 60 సంవత్సరాల తరవాత పెన్షన్ రూపంలో నగదు అందుతుంది అన్నారు. మేనేజర్ మానస మాట్లాడుతూ ఖాతాలు ఎల్లవేళలా సక్రమంగా పని చేయాలి అంటే ఎల్లపుడు ఖాతాని వాడుతూనే ఉండాలి అని ఆగిపోయిన ఖాతాలకు సి కె వై సి,రి కె వై సి ఎప్పటికప్పుడు చేయించు కోవాలన్నారు, వాటి వలన మీ ఖాతాలో నగదు సైబర్ మోసాలకు గురి కాకుండా కొంత వరకు జాగ్రత పడవచ్చు అన్నారు.10 ఏళ్ల పైన ఖాతా వాడక పోతే ఆ ఖాతా లోని నగదు డెఫ్ ఖాతా గా మరి నగదు ఆర్బీఐ కి ఖాతా కు జమ అవుతుంది అన్నారు.అటువంటి ఖాతాలను సరైన పత్రాలు బ్యాంక్ నందు పొందుపరిచి తిరిగి వాటిని మరల పునరుద్దరణ చేసుకోవచ్చు అన్నారు,అంతే కాకుండా ఆ నగదు కూడా ఖాతాలోకి వస్తాయి అన్నారు. కార్యక్రమంలోవెదుళ్లపల్లి బ్యాంక్ మేనేజర్ విజయ్ సందీప్ కుమార్ ,ఆర్డీఓ ఉదయమ్ ,ఎల్డిఎం శివ కృష్ణ,బి.సి. రత్నం, యూనియన్ బ్యాంక్ సిబ్బంది ,సి ఎఫ్ ఎల్ సిబ్బంది మహేంద్ర, మమత,తదితరులు పాల్గొన్నారు.




# బిర్యానీ ఆకులు కేవలం వంటలకే కాదు..

ఎ బిర్యానీ ఆకులు కేవలం వంటలకే కాదు.. ఆరోగ్యపరంగా కూడా ఎంతో ఉపయోగపడతాయి.. ఎలాగంటే..? బిర్యానీ ఆకుల గురించి అందరికీ తెలిసిందే. మసాలా వంటకాలను వండినప్పుడు వీటిని ఎక్కువగా వేస్తుంటారు. బిర్యానీల్లోనూ వాడుతారు. దీంతో వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. బిర్యానీ ఆకులనే తేజ్ పత్తా అని హిందీలో పిలుస్తారు. బిర్యానీ ఆకుల గురించి అందరికీ తెలిసిందే. మసాలా వంటకాలను వండినప్పుడు వీటిని ఎక్కువగా వేస్తుంటారు. బిర్యానీల్లోనూ వాడుతారు. దీంతో వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. బిర్యానీ ఆకులనే తేజ్ పత్తా అని హిందీలో పిలుస్తారు. ఆయుర్వేద ప్రకారం ఈ ఆకులు ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. ఈ ఆకులను కేవలం వంటలకే కాకుండా మనకు కలిగే వ్యాధులను నయం చేసుకునేందుకు కూడా ఉపయోగించవచ్చు. ఈ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు ఒక కప్పు మోతాదులో రోజులో ఎప్పుడైనా తాగుతుండాలి. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. ఈ ఆకుల్లో అనేక బయో యాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మనకు అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తాయి. బిర్యానీ ఆకుల్లో యూజినాల్, లినాలూల్, మైరిసిన్, యూకలిప్టోల్, ఫ్లేవనాయిడ్స్, కెఫియిక్ యాసిడ్, విటమిన్లు ఎ, సి, బి2, బి3, బి6, బి9, ఐరన్, మాంగనీస్, క్యాల్షియం, పొటాషియం, మెగ్నిషియం, జింక్, సెలీనియం అధికంగా లభిస్తాయి. వీటి వల్ల ఎన్నో రోగాలను నయం చేసుకోవచ్చు.బిర్యానీ ఆకులతో తయారు చేసే నీళ్లను తాగడం వల్ల మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఈ ఆకుల్లో ఉండే యూజినాల్, సినియోల్ అనే సమ్మేళనాలు జీర్ణశక్తిని మెరుగు పరుస్తాయి. జీర్ణ రసాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీంతో అజీర్తి తగ్గుతుంది. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్ధకం సైతం తగ్గుతుంది. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం బిర్యానీ ఆకుల్లో అనేక పాలిఫినాల్స్ ఉంటాయి. ఇవి ఇన్సులిన్‌ను శరీరం మెరుగ్గా శోషించుకునేలా చేస్తాయి. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో ప్రయోజనం కలుగుతుంది. షుగర్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. ముఖ్యంగా



టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు బిర్యానీ ఆకుల నీళ్లను తాగుతుంటే షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు.ఈ ఆకుల్లో ఉండే యూజినాల్, మైరిసిన్ అనే సమ్మేళనాలు యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా కూడా పనిచేస్తాయి. దీంతో శరీరంలో ఉండే వాపులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్, కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులు, తలనొప్పి ఉన్నవారికి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. బిర్యానీ ఆకుల్లో ఎక్స్‌పెక్టోరెంట్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ ఆకులతో చేసిన నీళ్లను సేవిస్తుంటే గొంతు, ముక్కు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. దీంతో దగ్గు, జలుబు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. ముక్కు దిబ్బడ తొలగిపోతుంది. శ్వాసనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గాలి సరిగ్గా లభిస్తుంది. ఈ ఆకుల్లో ఉండే విటమిన్లు సి, ఎ, జింక్, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు శరీర రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. ఈ ఆకుల్లో యాంటీ మైక్రోబియల్, గుణాలు ఉంటాయి. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాలు తగ్గేలా చూస్తుంది.

బిర్యానీ ఆకుల్లో ఉండే లినలూల్ అనే సమ్మేళనం ఒత్తిడి హార్మోన్ల ప్రభావాన్ని తగ్గిస్తుంది. దీంతో డిప్రెషన్, ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలను తగ్గించుకోవచ్చు. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. బిర్యానీ ఆకుల నీళ్లను తాగితే కిడ్నీలకు మేలు జరుగుతుంది. ఈ ఆకుల్లో డై యురెటిక్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలో అధికంగా ఉండే ద్రవాలను బయటకు పంపిస్తాయి. దీంతో కిడ్నీల్లోని టాక్సిన్లు బయటకు పోతాయి. కిడ్నీలపై పడే భారం తగ్గి ఆరోగ్యంగా ఉంటాయి. చర్మ సంరక్షణకు కూడా బిర్యానీ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకులను నీటితో కలిపి పేస్ట్‌లా చేసి ముఖానికి ఫేస్ ప్యాక్‌లా అప్లై చేయవచ్చు. దీంతో ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు తగ్గిపోతాయి.

# నరసరావుపేట డిసిసి అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం

## గ్రామస్థాయి నుండి అన్ని కమిటీలను నియమించి పార్టీ బలోపేతానికి కృషి చేయండి: ఏఐసీసీ సెక్రెటరీ గణేష్ కుమార్ యాదవ్

నరసరావుపేట జులై 24 (లక్ష్యం న్యూస్)::పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ సెక్రటరీ గణేష్ కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ సభకు అధ్యక్షులుగా పల్నాడు జిల్లా డీసీసీ అధ్యక్షులు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ వ్యవహరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐసిసి సెక్రెటరీ గణేష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ పల్నాడు జిల్లా వ్యాప్తంగా గ్రామస్థాయి మండల స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి జిల్లాస్థాయి వరకు అన్ని రకాల కమిటీలను నియమించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. పల్నాడు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో పార్టీ అభివృద్ధిపై తగిన సూచనలు సలహాలను తెలియజేశారు. రాహుల్ గాంధీ నీ ప్రధానిగా చూడటమే లక్ష్యంగా అందరూ పనిచేయాలని సూచించారు.



అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్ మస్తాన్ వల్లి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో 3500 కోట్ల రూపాయలు సుమారుగా లిక్కర్ స్కాం జరిగి వైకాపా నాయకులంతా జైలుకెళ్లే పరిస్థితులు వచ్చాయని వారు చేసిన ఒక్కొక్క అక్రమాలను వెలికి తీస్తా ఉంటే ఆశ్చర్యం వేస్తుందని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ పీసీసీ సభ్యులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు నాయకులు అంతా కష్టపడి ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడాలని తెలియజేశారు. పల్నాడు జిల్లా డిసిసి అధ్యక్షులు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ ఏఐసీసీ సెక్రెటరీ గణేష్ కుమార్ యాదవ్ సూచనల మేరకు గ్రామస్థాయి మండల స్థాయి నియోజకవర్గస్థాయి జిల్లాస్థాయి అన్ని రకాల కమిటీలను నియమించి పార్టీలో అందరినీ సమన్వయం చేస్తూ పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తామని పల్నాడు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం. రాధాకృష్ణమూర్తి, సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చుక్కా చంద్రపాల్, కాంగ్రెస్ పార్టీ వినుకొండ నియోజకవర్గ కోఆర్డినేటర్ బోయపాటి రామాంజనేయులు, కాంగ్రెస్ పార్టీ పెదకూరపాడు అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ పమిడి నాగేశ్వరావు, కాంగ్రెస్ పార్టీ మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గురజాల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ యలమందారెడ్డి, పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంటా గోపి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ఎం భాష,ఖాజావలి, కొండలు తదితర మండల స్థాయి నియోజకవర్గస్థాయి పల్నాడు జిల్లా స్థాయి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రపంచంలో అందమైన నల్లని గులాబీలు వికసించే ఒకే ఒక ప్రాంతం.. ఎక్కడంటే

ప్రకృతిలో అందాలు అనగానే పువ్వులు గుర్తుకొస్తాయి. రంగు, రూపు, వాసనలతో ఆకట్టుకుంటాయి. ఒకొక్క పువ్వుది ఒకొక్క తీరు. దేనికదే అందం అనిపిస్తాయి. అలాంటి అందమైన పువ్వుల్లో గులాబీ పువ్వులు కూడా ఒకటి. సుగంధానికి, ఆకర్షణకు పెట్టింది పేరు గులాబీ పువ్వు.. దీనిలో లెక్కకు మించి రకాలున్నాయి. అడవి జాతుల గులాబీలు 150 రకాలు ఉండగా.. మానవ సృష్టి అయిన సంకర జాతి గులాబీలు 30,000 వేల రకాలున్నాయి.గులాబీ పువ్వుల్లో అతి పెద్ద పువ్వు సుమారు 33 ఇంచుల వెడల్పుతో ఉంటుంది. ఇక అతి చిన్న గులాబీ పువ్వు బియ్యం గింజ సైజ్ లో ఉంది. మార్కట్ లో రకరకాలు గులాబీ పువ్వులు రకరకాల రంగుల్లో దొరుకుతాయి. వీటిల్లో కొన్ని తీగ జాతికి చెందినవి కాగా.. మరికొన్ని మొక్క జాతికి చెందినవి. గులాబీ పువ్వుల్లో అతి పెద్ద పువ్వు సుమారు 33 ఇంచుల వెడల్పుతో ఉంటుంది. ఇక అతి చిన్న గులాబీ పువ్వు బియ్యం గింజ సైజ్ లో ఉంది. మార్కట్ లో రకరకాలు గులాబీ పువ్వులు రకరకాల రంగుల్లో దొరుకుతాయి. వీటిల్లో కొన్ని తీగ జాతికి చెందినవి కాగా.. మరికొన్ని మొక్క జాతికి చెందినవి.గులాబీలు అంటే గులాబీ రంగు, పసుపు, ఎరుపు, తెలుపు వంటివి ఎక్కువగా గుర్తుకొస్తాయి. అనేకాదు కొన్ని రంగుల కలయికతో ఉన్న గులాబీలు కూడా కనిపిస్తూ ఆకట్టుకుంటున్నాయి. అయితే నలుపు రంగు గులాబీని ఎప్పుడైనా చూశారా.. అది కూడా ప్రకృతిలో సహజంగా పూచే బ్లాక్ కలర్ రోజ్ గురించి మీకు తెలుసా.. గులాబీలు అంటే గులాబీ రంగు, పసుపు, ఎరుపు, తెలుపు వంటివి ఎక్కువగా గుర్తుకొస్తాయి. అనేకాదు కొన్ని రంగుల కలయికతో ఉన్న గులాబీలు కూడా కనిపిస్తూ ఆకట్టుకుంటున్నాయి. అయితే నలుపు రంగు గులాబీని ఎప్పుడైనా చూశారా.. అది కూడా ప్రకృతిలో సహజంగా పూచే బ్లాక్ కలర్ రోజ్ గురించి మీకు తెలుసా..వెల్వెట్ గులాబీనే నలుపు రంగు గులాబీ అని అంటారు. ఇది చూసేందుకు నల్లగా కనిపిస్తుంది. నలుపు రంగు గులాబీ సహజంగా భూమిపై పెరిగే ఏకైక ప్రదేశం ఉంది. అవును ఈ నల్ల గులాబీలు ప్రపంచంలో టర్కీలో మాత్రమే పెరుగుతాయి. వెల్వెట్ గులాబీనే నలుపు రంగు గులాబీ అని అంటారు. ఇది చూసేందుకు నల్లగా కనిపిస్తుంది. నలుపు రంగు గులాబీ సహజంగా భూమిపై పెరిగే ఏకైక ప్రదేశం ఉంది. అవును ఈ నల్ల గులాబీలు ప్రపంచంలో టర్కీలో మాత్రమే పెరుగుతాయి.నగరాల్లో జీవన వేగాన్ని తగ్గించడానికి, పర్యావరణ సామరస్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఏర్పాటు అయిన రోజ్ యూనియన్ సంస్థ టర్కీలోని ఓ ప్రధాన నగరంలో పూచే నల్ల గులాబీని ప్రపంచానికి పరిచయం చేసింది. నగరాల్లో జీవన వేగాన్ని తగ్గించడానికి, పర్యావరణ సామరస్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఏర్పాటు అయిన రోజ్ యూనియన్ సంస్థ టర్కీలోని ఓ ప్రధాన నగరంలో పూచే నల్ల గులాబీని ప్రపంచానికి పరిచయం చేసింది.ఆగ్నేయ ప్రావిన్స్‌లోని హాల్ఫెటి జిల్లాలోని కొన్ని నేలల్లో మాత్రమే ఈ నల్ల గులాబీ సహజంగా పెరుగుతుంది. డార్క్ కలర్ తో నల్ల గులాబీ .. దీని రేకులతో ప్రసిద్ధి చెందింది. ఈ పువ్వు మార్చి-ఏప్రిల్, అక్టోబర్-నవంబర్లలో వెల్వెట్ రంగుని తలపించేలా డార్క్ నలుపు రంగును కలిగి ఉంటుంది. ఇతర సీజన్లలో ఈ పువ్వు రంగు కొద్దిగా మారుతుంది.ఆగ్నేయ ప్రావిన్స్‌లోని హాల్ఫెటి జిల్లాలోని కొన్ని నేలల్లో మాత్రమే ఈ నల్ల గులాబీ సహజంగా పెరుగుతుంది. డార్క్ కలర్ తో నల్ల గులాబీ .. దీని రేకులతో ప్రసిద్ధి చెందింది. ఈ పువ్వు మార్చి-ఏప్రిల్, అక్టోబర్-నవంబర్లలో వెల్వెట్ రంగుని తలపించేలా డార్క్ నలుపు రంగును కలిగి ఉంటుంది. ఇతర సీజన్లలో ఈ పువ్వు రంగు కొద్దిగా మారుతుంది.ఈ నల్ల గులాబీలు, టర్కిష్‌లో "కరాగుల్" అని పిలుస్తారు. ఇతర గులాబీ మొక్కలకంటే బలమైన ముళ్ళు ఉంటాయి. ఈ గులాబీ మొక్కలు ప్రత్యేకమైన %్రూం% స్థాయితో సహా విలక్షణమైన లక్షణాలను కలిగి ఉన్న హల్ఫెటీ పట్టణంలోని నేలల్లో మాత్రమే పెరుగుతాయి. వెల్వెట్ గులాబీలు నల్లగా కనిపిస్తాయి.ఈ నల్ల గులాబీలు, టర్కిష్‌లో "కరాగుల్" అని పిలుస్తారు. ఇతర గులాబీ మొక్కలకంటే బలమైన ముళ్ళు ఉంటాయి. ఈ గులాబీ మొక్కలు ప్రత్యేకమైన %్రూం% స్థాయితో సహా విలక్షణమైన లక్షణాలను కలిగి ఉన్న హల్ఫెటీ పట్టణంలోని నేలల్లో మాత్రమే పెరుగుతాయి. వెల్వెట్ గులాబీలు నల్లగా కనిపిస్తాయి.ఇర్రెసిస్టిబుల్ తీపి వాసనతో ఇంద్రియాలను మైమరపిస్తాయి. గులాబీ మొగ్గలు కూడా ముదురు రంగులో ఉంటాయి. మొగ్గ పూర్తిగా పువ్వుగా వికసిస్తే ఆ పుష్పం తీవ్రమైన రెడ్ వైన్ రంగులో కనిపిస్తుంది. ఇర్రెసిస్టిబుల్ తీపి వాసనతో ఇంద్రియాలను మైమరపిస్తాయి. గులాబీ మొగ్గలు కూడా ముదురు రంగులో ఉంటాయి. మొగ్గ పూర్తిగా పువ్వుగా వికసిస్తే ఆ పుష్పం తీవ్రమైన రెడ్ వైన్ రంగులో కనిపిస్తుంది.ఇప్పుడు హాల్ఫెటీ నివాసితులు తమ నల్ల గులాబీని బ్రాండ్‌గా మార్చాలనుకుంటున్నారు. ఎందుకంటే టర్కీలో గులాబీలతో చేసే వ్యాపారం ప్రపంచ ప్రసిద్దిగాంచింది. నేడు టర్కీ, బల్గేరియా దేశాల్లో ప్రపంచంలోని గులాబీ నూనె ఉత్పత్తిలో 80 శాతం వరకు ఉన్నాయి. ఇప్పుడు హాల్ఫెటీ నివాసితులు తమ నల్ల గులాబీని బ్రాండ్‌గా మార్చాలనుకుంటున్నారు. ఎందుకంటే టర్కీలో గులాబీలతో చేసే వ్యాపారం ప్రపంచ ప్రసిద్దిగాంచింది. నేడు టర్కీ, బల్గేరియా దేశాల్లో ప్రపంచంలోని గులాబీ నూనె ఉత్పత్తిలో 80 శాతం వరకు ఉన్నాయి.నల్ల గులాబీల పెంపకాన్ని ప్రోత్సహించడానికి వ్యాపార ప్రణాళికతో ముందుకు వచ్చిన తర్వాత ఇప్పుడు ఇస్తాంబుల్‌కు కొలోన్‌లు, టర్కిష్ డిలైట్ , ఐస్‌క్రీం కోసం ఈ నల్లని గులాబీ రేకులను సరఫరా చేస్తున్నారు. రోజు రోజుకీ ఈ గులాబీలకు డిమాండ్ పెరిగిపోతోంది. ముఖ్యంగా ఈ నల్లని గులాబీలతో కరాగుల్ వైన్ తయారు చేస్తున్నారు. ఈ వైన్ కు ఇస్తాంబుల్‌లో విపరీతమైన మార్కెట్ ఉంది. నల్ల గులాబీల పెంపకాన్ని ప్రోత్సహించడానికి వ్యాపార ప్రణాళికతో ముందుకు వచ్చిన తర్వాత ఇప్పుడు ఇస్తాంబుల్‌కు కొలోన్‌లు, టర్కిష్ డిలైట్ , ఐస్‌క్రీం కోసం ఈ నల్లని గులాబీ రేకులను సరఫరా చేస్తున్నారు. రోజు రోజుకీ ఈ గులాబీలకు డిమాండ్ పెరిగిపోతోంది. ముఖ్యంగా ఈ నల్లని గులాబీలతో కరాగుల్ వైన్ తయారు చేస్తున్నారు. ఈ వైన్ కు ఇస్తాంబుల్‌లో విపరీతమైన మార్కెట్ ఉంది.గువ హాల్ఫెటీలో పట్టణంలోని వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న ఒక గ్రీన్‌హౌస్‌లో 1,000 నల్లని గులాబీ మొక్కలు ఉన్నాయి. అయితే 2000వ దశకం ప్రారంభంలో యూఫ్రేట్స్ నదిపై ఒక ఆనకట్ట నిర్మాణ సమయంలో ఈ ప్రాంతాన్ని వరదలు ముంచెత్తాయి. ఈ పువ్వుని రక్షించుకోవడానికి ఆ పట్టణ ప్రజలు భారీ ర్యాలీ చేశారు. గువ హాల్ఫెటీలో పట్టణంలోని వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న ఒక గ్రీన్‌హౌస్‌లో 1,000 నల్లని గులాబీ మొక్కలు ఉన్నాయి. అయితే 2000వ దశకం ప్రారంభంలో యూఫ్రేట్స్ నదిపై ఒక ఆనకట్ట నిర్మాణ సమయంలో ఈ ప్రాంతాన్ని వరదలు ముంచెత్తాయి. ఈ పువ్వుని రక్షించుకోవడానికి ఆ పట్టణ ప్రజలు భారీ ర్యాలీ చేశారు.అయితే ప్రస్తుతం టర్కీలో పదహారుతో రంగుల నల్ల గులాబీలు సహా ప్రపంచవ్యాప్తంగా 20 రకాల నల్ల గులాబీలు ఉన్నట్లు వృక్షశాస్త్రజ్ఞుడు అలీ ఇకిన్సి చెప్పారు. అయితే హాల్ఫెటి జిల్లాలోని కొన్ని నేలల్లో దొరికే నల్ల గులాబీలు లాంటివి కావని అన్నారు. ఎందుకంటే ఇక్కడ నల్ల గులాబీ మొక్కను ప్రపంచంలో వేరే ఎక్కడ నాటినా అక్కడ పూసే పువ్వు నల్లగా లేదా రెడ్ వైన్ కలర్ లో ఉందని చెప్పారు. అయితే ప్రస్తుతం టర్కీలో పదహారుతో రంగుల నల్ల గులాబీలు సహా ప్రపంచవ్యాప్తంగా 20 రకాల నల్ల గులాబీలు ఉన్నట్లు వృక్షశాస్త్రజ్ఞుడు అలీ ఇకిన్సి చెప్పారు. అయితే హాల్ఫెటి జిల్లాలోని కొన్ని నేలల్లో దొరికే నల్ల గులాబీలు లాంటివి కావని అన్నారు. ఎందుకంటే ఇక్కడ నల్ల గులాబీ మొక్కను ప్రపంచంలో వేరే ఎక్కడ నాటినా అక్కడ పూసే పువ్వు నల్లగా లేదా రెడ్ వైన్ కలర్ లో ఉందని చెప్పారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P.
and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO